
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త


ఆదివారం 23, నవంబర్ 2025 | 16 పేజీలు

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ
- బోనకల్‌లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

2వ పేజీలో...



# దోపిడీదారులను, దళారులను దగ్గరకు రానివ్వం

- 2047 కల్లా ప్రపంచంతో పోటీ పడే స్థాయికి రాష్ట్రం ఎదుగుతుంది
- నిరంతరం అభివృద్ధి మన అడుగు
- రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు నాణ్యమైన చీరలు
- 13,500 కోట్లతో రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం
- రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు రెండు వందల యూనిట్ వరకు ఉచిత విద్యుత్
- రెండు మూడు రోజుల్లో మరొక దఫా వడ్డీ లేని రుణాల పంపిణీ
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అనేది ఒక గేమ్ చేంజర్
- విద్యతోనే సామాజిక మార్పు
- వైరా నియోజకవర్గ కేంద్రం బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వైరా టౌన్ నవంబర్ 22 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పైసా పైసా పోగు వేసి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని,నిరంతరం అభివృద్ధి తమ అడుగు అని ఈ ప్రభుత్వం ప్రజలకు అంకితం అని దోపిడీదారులను దళారులను దగ్గరకు రానివ్వమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం వైరా నియోజకవర్గంలో రూ 400 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 2047

2వ పేజీలో...



# పేదల గుండెచప్పుడు.. సిపిఐ

- భారత గడ్డపై సిపిఐకు 100ఏళ్ళు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

**బూర్గంపహాడ్/సారపాక, నవంబర్ 23, ప్రభాతవార్త**

పేదల ప్రజల గుండె చప్పుడు సిపిఐ అని, భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న చరిత్ర ఒక సిపిఐ పార్టీకే సాధ్యమైన విషయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్కే సాబీర్ పాషాలు అన్నారు. భారత కమ్యూనిస్టు శతజయంతి ఉత్సవాలలో భాగంగా నవంబర్ 15 నుండి 25 వరకు తలపెట్టిన ప్రచారంలో భాగంగా శనివారం బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర్ కు చేరుకున్న బస్సు ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మోరంపల్లిబంజర్లో



2వ పేజీలో...




भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
केंद्रीय कमेटी

# హిడ్మాది బూటకపు.. ఎన్‌కౌంటర్

- అనారోగ్యంతోనే విజయవాడ వచ్చాడు
- ద్రోహులు ఇచ్చిన సమాచారంతో పట్టుబడ్డారు
- నవంబర్ 15న అదుపులోకి తీసుకున్న ఎస్పెబీ పోలీసులు
- కేంద్రహోం శాఖ ఆదేశాలతో హత్య
- 23న దేశవ్యాప్తంగా నిరసన దినోత్సవాన్ని పాటించండి
- మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు లేఖ విడుదల

2వ పేజీలో...

**చర్ల, ప్రభాతవార్త :**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మడివి హిడ్మా, కామ్రేడ్ రాజే (రాజక్క)తో పాటు మరో ఆరుగురు దళసభ్యులను పోలీసులు పట్టుకుని మారేడుమిల్లి అటవి ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చేసి ఎదురుకాల్పుల్లో మృతిచెందినట్లు పోలీసులు కట్టుకథ చెప్పారని మావోయిస్టు కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేశారు. హిడ్మా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం కొంతమందితో కలిసి విజయవాడ చేరుకున్నారు.వైద్యశాలలో చికిత్సలు నిర్వహించుకుంటున్న సమయంలో కొంతమంది ద్రోహులు ఇచ్చిన సమాచారంతో

## దోపిడీదారులను, దళారులను దగ్గరకు రానివ్వం

**(మొదటి పేజీ తరువాయి..)**

సంవత్సరం కల్లా తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి వెళ్లనుంది అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అనేది ఒక గేమ్ చేంజర్ అని, విద్యతోనే సామాజిక మార్పు జరగడంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైరా నియోజకవ ర్గంలో 20 ఎకరాల లో 200 కోట్లతో స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ స్కూలులో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు కూడా అందులోని నివాసం ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు లిటరరీ యాక్టివిటీస్ పాటు క్రీడల్లో కూడా వారిని ప్రోత్సహిస్తామన్నారు. బహుశా భారత దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి స్కూళ్ల నిర్మాణం చేపట్టలేదని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గొప్పతనం అన్నారు. వైరా నియోజకవర్గంలో చేపడు తున్న ఈ స్కూలు నిర్మాణం కోసం ఇప్పటికే కలెక్టర్ ఖాతాలో 30 కోట్ల నిధులను జమ చేశామని ప్రతి 15 రోజులకు ఒకసారి నిధులు విడుదల చేస్తామన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో డైట్,కాస్మోటిక్ చార్జీలు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కున్నారని సరైన పోషకాహారం కూడా అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెరిగిన ధరల కనుగుణంగా లెక్కలు కట్టి 40 శాతం డైట్ చార్జీలను పెంచి ప్రతి విద్యార్థికి ఇచ్చామన్నారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలకు సంబంధించి సబ్బు నూనె ఇతర అవసరాల కోసం ఏకంగా 200 శాతం పెంచామన్నారు. డైట్ కాస్మెటిక్ ఛార్జ్ లో పెంచడమే కాకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు అందేలా నిష్ణాతులైన వారితో ఆయా పాఠశాలల్లో డిస్ప్లే పెట్టించామన్నారు . ప్రతి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి చీరలను పంపిణీ చేయనున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వకపోవడంతో మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే కోటి మంది మహిళలకు ప్రత్యేక ప్రతి ఏటా 20 వేల కోట్లను వడ్డీ లేని రుణంగా ఇవ్వడా నిర్ణయించామని ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని రెండు మూడు రోజుల్లో మరొక దఫా వడ్డీ లేని రుణాలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలకు పెట్రోల్ బంక్ లతోపాటు సోలార్ పవర్లను కూడా అందజేస్తున్నామని ప్రతి మహిళకు రెండు మెగావాట్లు తగ్గకుండా సోలార్ యూనిట్ ఇచ్చి వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తామన్నారు.ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని నిరంతరం కొనసాగుతుం దన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటికే 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేశామని ఇప్పటికే రెండు స్లాబులు కూడా పూర్తి అయ్యాయన్నారు. ఈ నియోజకవర్గంలో తనకెంతో అనుబంధం ఉందని, విడదీయరాని బంధం ఉందని ప్రతి ఊరు ప్రతి మనిషి వారి సమస్యలు అన్నీ తనకు తెలుసు అన్నారు. తన రాజకీయ జీవితం కూడా ఈ నియోజకవర్గ నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. వైరా నియోజకవర్గం ప్రజలకు తాగు సాగునీటి కోసం తాను దీక్ష ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, తొలిసారి కేసు నమోదు కావడంతో పాటు కోర్టు కూడా వెళ్ళింది ఈ నియోజకవర్గ ప్రజల కోసమేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైరా ప్రాజెక్టుకు సంబంధించి లెఫ్ట్ రైట్ కెనాల్ లైనింగ్ కోసం 42 కోట్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పనులను పూర్తి చేయడం కోసం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం 42 కోట్లను వెచ్చించి పనులు చేపడుతుందన్నారు. వైరా నియోజకవర్గంలోని గిరిజన రైతులకు కరెంటు లేక సాగు చేయలేకపోవడంతో 5 వేల బోర్లను వేయించడంతో పాటు కరెంటు కూడా సరఫరా చేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా గిరిజన రైతులకు సోలార్ యూనిట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, మరియు జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ప్రజల గుండెచప్పుడు సిపిఐ

**(మొదటి పేజీ తరువాయి..)**

పార్టీ జెండాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బస్సు ప్రచార జాతతో పాటు నాయ కులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా సారపాక ప్రధాన కూడలికు చేరుకున్నారు. సారపాక సెంటర్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్ప వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె సాబీర్ పాషాలు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వతంత్రం కోసం అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలను విముక్తి కల్పించి, పేద ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమైన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రచార జాతర నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న 5లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు అభిమానులు మేధావు లు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు( లడ్డా) మాట్లాడుతూదేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ఐదేళ్లు అధికారంలో లేకుంటే కానరకుండా పోయే పార్టీలు ప్రజల అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజలు అవసరాలను కూడా తీర్చలేని పార్టీల కన్నా ఈ రోజు వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. మనకు అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఈ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీగా భద్రాచలం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి నెల్లికంటి సత్యం, మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికం ఠరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యా విశ్వనాథం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పేరాల శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, వి మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి నక్కం నాగేశ్వరరావు, అశ్వాపురం సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, నాయకులు అలవాల సీతారామిరెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, సిద్ధారపు సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, పాండవుల బిక్షం, తోకల శ్రీను, మల్సూర్, సారెడ్డి గోవింద్, రాంబాబు, పేరం వెంకటేశ్వరరెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, సోడే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు ఏపీ ఎస్బిబీ పోలీసులు ఈ నెల 15న అదుపులోకి తీసుకున్నారని, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకుని వెళ్ళి నిరాయుధులను చేసి కాల్చి చంపి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారని అన్నారు. తన విలువైన జీవితాన్ని త్యాగం చేసి విప్లవ స్ఫూర్తిని ఉధృతం చేసే, సైద్ధాంతిక బలాన్ని ప్రదర్శించి అమరుడు అయిన హిడ్మాకు మావోయిస్టు పార్టీ తలవంచి వినయంగా నివాళులు అర్పిస్తుందని తెలిపారు. చివరి శ్వాస వరకు ఉద్యమంలో ఉంటూ ప్రాణాలు త్యాగం చేసిన రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ ప్రాంతీయ సభ్యుడు టెక్ శంకర్, చైతు, కమలు, మల్లాల్, దేవాలకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దారుణ హత్యలకు నిరసనగా నవంబర్ 23న దేశవ్యాప్తంగా నిరసన దినోత్సవాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానం అమలు చేస్తూ నిరంతర హత్యల ద్వారా ప్రజలలో భయాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారని, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ఈ హత్యలను నిర్వహిస్తుందని అన్నారు. రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఎన్నికల కమీషన్‌ను మోడీ కమీషన్‌గా మార్చారని ఆరోపించారు. అధికార వ్యవస్థను తమ గుప్పిట్లో ఉంచుకుని బీహార్ ఎన్నికల్లో గెలిచారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలను నిర్మూలించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను కూల్చి వేసే ప్రణాళికను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజానాయకుడు కామ్రేడ్ హిడ్మా వంటి సాహసోపేత యుద్ధ కమాండర్‌ల చరిత్ర నుంచి ప్రేరణ పొంది కుళ్ళిపోయిన వ్యవస్థను నిర్మూలించే అంతిమ లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బీజేపీ మనువాద ప్రజలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, ఈ పోరాటంలో రైతులు, కార్మికులు యువత, విద్యార్థులు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సమన్వయంతో ఉద్యమించాలని అన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**బోనకల్, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి!!బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు



భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దాని శెట్టి. సిపి సునీల్ దత్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని పట్టించుకోని కొడుకుల సేల్ డీడ్ రద్దు

**నవంబర్ 22 ప్రభాతవార్త తిప్పర్తి**

వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదంటూ తిప్పర్తి మండలం రాజుపేట గ్రామానికి చెందిన లోకానికి కోటయ్య జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు బాధితుడు తన పెద్ద కొడుకు 1,17 గుంటకల చిన్న కొడుకు 1, 17 గుంటల భూమిని సేల్ డీడీ తిరిగి తండ్రి కోటయ్య పేరు మీద బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు తన భూమి ఇప్పించినందుకు జిల్లా కలెక్టర్. ఆర్ డి ఓ. తిప్పర్తి తాసిల్దార్ ఆర్ రామకృష్ణ . సిఐ కొండల్ రెడ్డి. ఎస్ఐ శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ

**నవంబర్ 22 ప్రభాత వార్త తిప్పర్తి**



తిప్పర్తి మండలం లోని ఆదివారం. సోమవారం ఇందిరమ్మ మహిళ శక్తి చీరలో పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో సుధాకర్. ఏపిఎం సంకు హరికుమార్ తెలిపారు తిప్పర్తి మండలానికి 8350 ఇందిరమ్మ చీరలు వచ్చినట్టు తెలిపారు. అన్ని గ్రామాలలో ఆటోల ద్వారా చీరలు పంపిస్తున్నట్లు తెలిపారు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సంఘం మహిళ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. 23వ తేదీ. మామిడాల .గడ్డి కొండారం .గోదావరి గూడెం. శిలార్మియగూడెం. ఏ దుప్పలపల్లి. ఎర్రగడ్డ గూడెం. జొన్నగడ్డగూడెం. రాజుపేట .గ్రామాల్లో నిర్వహించినట్లు తెలి పారు 24వ తేదీ సోమవారం రోజు మండలంలోని మిగిలిన గ్రామాలలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులు తెల్ల రేషన్ కార్డు కలిగి సంఘంలో లేని 18 సంవత్స రాలు పూర్తయిన మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**గుర్రంపోడు (పెద్ద అడిశర్లపల్లి)22 నవంబర్ ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి!! ఆదేశాల మేరకు గుర్రంపోడు మండలంలోని చామలోని బావి గ్రామానికి చెందిన లబ్ధిదారులు రామసాని అండాలు 60000 రూపాయలు,మంటిపల్లి లింగయ్య కు 12000 రూపాయలు, మంటిపల్లి స్వరూపకు 38000 రూపాయలు,కోర్పోలు శ్రీనివాస్ రెడ్డి 60 వేయిల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల శంకర్ గౌడ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆసరాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసాని సుధీర్ రెడ్డి, తిరందాస్ నరసింహ, వల్కి ప్రభాకర్, పోలేని శంకరయ్య, మంటిపల్లి ఆంజనేయులు, షేక్ చాంద్ పాష, ఐటికాల వెంకటయ్య, మంటిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

## తరలి వచ్చిన భక్తులు

తల్లాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలోగల కోట మైసమ్మ తల్లి ప్రాంగణంలో అయ్యప్ప పూడిపూజా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. తల్లాడకు చెందిన బొడ్డు శ్రీను 18వ పడి సందర్భంగా ఏర్పాటు చేసిన





పడిపూజా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మెట్లను అందంగా అలంకరించడంతో పాటు పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు. బొడ్డు సోదరులు అయ్యప్పపై ఉన్న అభిమానంతో ప్రతి సంవత్సరం మాల ధరించి, శబరిమైలకు వెళుతుంటారు. బొడ్డు శ్రీను 18వ పడి సందర్భంగా కార్యక్రమానికి ఆలయ అర్చకుడు మణికంఠ గురుస్వామిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు శ్రీను గురుస్వామిని పెరిక నాగేశ్వరరావు తో పాటు శ్రీను సోదరులు మల్లయ్య, బొడ్డు సత్యం, కుటుంబ సభ్యులు సోదరుడి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్ప భక్తి గీతాలు ఆలపిస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు లాలయ్య, వెంకట స్వామి, పొన్నం శ్రీకాంత్, కొమ్మినేని



రామయ్య, మణికంఠ, ఇజ్జగాని గోవిందరావు పాల్గొన్నారు.

## జీఓ ప్రతులు దగ్ధం




తల్లాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మోడి ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని శనివారం మండల పరిధిలోని నరసరావుపేట వద్ద శనివారం జీవో ప్రతులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా, ఆలకుంట శ్రీను, చిన్న ప్రభాకర్, బలరాం, సుధాకర్, అజయ్, నాగరాజు, రామకృష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో గ్రామపంచాయితీ రిజర్వేషన్లు ఇవే

తల్లాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. తల్లాడ మేజర్ పంచాయితీ గతంలో బిసి జనరల్‌కు కేటాయించగా శనివారం రిజర్వేషన్లు రాగా తల్లాడ ఓసీ జనరల్‌కు కేటాయించారు. అన్నారుగూడెం (ఎస్సీ మహిళ), గోపాలపేట (ఎస్సీ మహిళ), బాలపేట (జనరల్ మహిళ), మల్లారం (ఓసి), బిల్లుపాడు (బిసి మహిళ), రామచంద్రాపురం (ఓసి), వెంగన్నపేట (ఎస్టీ మహిళ), రేజర్ల (బిసి మహిళ), తెలగారం (ఎస్టీ) , నూతనకల్ (ఎస్సీ మహిళ), రంగం బంజర్ (ఓసి), మల్సూరు తండా (ఓసి మహిళ), మిట్టపల్లి (ఓసి మహిళ), రామానుజవరం (ఎస్సీ), లక్ష్మీపురం (ఎస్సీ మహిళ), ముద్దునూరు (ఓసీ), కుర్నవల్లి (ఎస్సీ), కలకొడిమ (ఓసీ మహిళ), కేశవాపురం (బిసి), బస్వాపురం (ఓసి మహిళ), పినపాక (ఓసీ), మంగాపురం (బిసి), అంబేద్కర్ నగర్ (ఓసీ మహిళ), కొడవటి మెట్ట (ఎస్సీ), గొల్లగూడెం (ఓసీ మహిళ), కొత్త వెంకటగిరి (ఓసీ) లుగా రిజర్వేషన్లను కేటాయించారు.

### అంబేద్కర్ నగర్, మల్సూరు తండా లో విచిత్రమైన రిజర్వేషన్లు
### రెండు పంచాయితీల్లోనూ ఓసీ మహిళకు రావడం చర్చనీయాంశం

తల్లాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

అంబేద్కర్ నగర్ పంచాయితీలో నూటికి నూరు శాతం మంది ఎస్సీలు కాగా, ఆ పంచాయితీ ఓసీకు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వం మండలంలో కొత్త పంచాయితీల్లో అంబేద్కర్ నగర్‌ను పంచాయతీగా ప్రకటించగా అక్కడ దాదాపు 300 మంది ఓటర్లు ఎస్సీలోని మాల సామాజిక వర్గం వారు ఉండగా రిజర్వేషన్‌లలో అంబేద్కర్ నగర్ పంచాయితీని ఓసి మహిళకు దక్కగా మల్సూరు తండాలో నూటికి 90 మంది గిరిజనులు ఉండగా గత ప్రభుత్వం ప్రత్యేకంగా మల్సూరు తండాను ప్రత్యేకంగా పంచాయితీగా గుర్తించగా ఈ ఎన్నికల్లో మల్సూరు తండాను ఓసి మహిళకు కేటాయించడంతో గిరిజనుల్లో ఆందోళన నెలకొంది.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్!!



మధిర నవంబర్ 22 ప్రభాతవార్త

స్కూటీ లో ఎండు గంజాయిని విక్రయానికి తరలిస్తున్న క్రమంలో ముగ్గురు యువకులను మధిర రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామ శివారులో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి మధిర రూరల్ సీఐ డి.మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ ్మ భార్గవి తో కలిసి తన ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. రూరల్ ఎస్సై లక్ష్మీ ్మ భార్గవి సిబ్బందితో కలిసిసిరిపురం గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో బోనకల్ మండలం కలకోట గ్రామం నుండి స్కూటీపై అదే గ్రామానికి చెందిన యంగల కార్తీక్ (22), తోటపల్లి రాహుల్ (19) తోటపల్లి చరణ్ శేఖర్!!ఠాగూర్ (24) లు సిరిపురం గ్రామానికి వస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న వీరిని నిలుపుదల చేసి వాహనాన్ని తనిఖీ చేయగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ఎండు గంజాయి ఒక కిలో 80 గ్రాములు గుర్తించారు. సదరు యువకులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులకు కొంతకాలం నుండి గంజాయి సేవించడం అలవాటుగా మారిందని వెల్లడించారు. ఈ గంజాయిని చింతూరు అటవీ ప్రాంతానికి చెందిన వ్యక్తి నుండి కొనుగోలు చేసి తమ గ్రామ సమీపంలోని రాళ్లవాగు ప్రాంతంలో గంజాయిని తాగేవారమని వెల్లడించినట్లు సిఐ తెలిపారు. ఇదే క్రమంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి కిలో రూ 3 వేలకు కొనుగోలు చేసి అట్టి గంజాయిని తాము సేవించడంతో పాటు మిగిలిన గంజాయిని విక్రయించేందుకు సిరిపురం గ్రామానికి వెళుతున్నట్లు యువకులు వెల్లడించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం స్కూటీతో పాటు ఒక సెల్ ఫోన్ ను ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ ముగ్గురు యువకులతో పాటు మరో ముగ్గురు గంజాయి సేవనం విక్రయాలకు సంబంధించి గ్రూపుగా ఉన్నారని, మిగిలిన ముగ్గురు ప్రస్తుతం పరారీలో ఉన్నారని సిఐ వెల్లడించారు. అదుపులోకి తీసుకున్న నిందితులను కోర్టు ఎదుట హాజరు పరుచునున్నట్లు సిఐ తెలిపారు. సమావేశంలో కానిస్టేబుళ్ళు ఈ.తిరుపతిరావు శాంత కుమార్ జి.గోపాలరావు, పి నాగరాజు ఎస్కే రవి (హోంగార్డు) తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మిత్రులచే బియ్యం వితరణ

కారేపల్లి నవంబర్22 ప్రభాతవార్త

పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ బద్రు ఇటీవల మృతి చెందడంతో స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం వితరణగా అందజేశారు.స్నేహితుల పాఠశాల మిత్రులైన గాంధీ, మాన్సింగుల తండ్రి మృతి చెందడం ఎంతో బాధగా ఉందని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ప్రేమ్ సింగ్, అన్వేష్, శ్రీహరి, ప్రవీణ్, ప్రవీణ్ కుమార్, సంతోష్, వీరన్న, సతీష్, రమేష్, కిషోర్ , మాజీ సర్పంచ్ సక్రు నాయక్ మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది

# నేరాలు-దారుణాలు

## సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు..పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం, అగ్ని మంట వచ్చే వాటిని అమర్చి, రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని తెలిపారు. ఇప్పటికే సుమారు1000 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల నివారణకు కలుపు మందు స్ప్రే

కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలను మండల యువజన కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వ హించారు.స్వగ్రామంలో పాఠశాల పరిసరా లలో పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నందున వాటి నివారణకు స్వచ్ఛందంగా ముందు కు వచ్చి సొంత ఖర్చులతో కలుపు మం దును స్ప్రే చేశారు.విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యం కొరకు,పాఠశాల అభివృద్ధిలో తాను సైతం అంటూ ముందుకు వచ్చిపరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు.స్వయంగా రాజేష్ కలుపు మందుస్ప్రే చేసి పాఠశాల పరిసరాలను పరిశుభ్ర పరిచారు.పాఠశాల పరిసరాలలో పరిశుభ్ర త కొరకు రాజేష్ ముందుకు వచ్చి స్వచ్ఛకార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థు లు,వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు,ఉపా ధ్యాయులు అభినందించారు.ఈ సంద ర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని,పరిసరాల పరిశుభ్రత ప్రగతికి సోపానమని అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపా యాల కల్పనకు ప్రతి ఒక్కరు తోడ్పాటును ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షణ కొరకు రూపొందించిన చట్టమే పోక్సో

కామేపల్లి,నవంబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా బాలల హక్కులు,పోక్సో చట్టంపై విద్యార్థిని విద్యార్థులకు గోవింద్రాల సర్కిల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.లలితమ్మ అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యం,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు లింగానాయక్,ఉపాధ్యాయులు వేణు,నాగయ్య,నాగేశ్వరరావు,లక్ష్మపతి, రాములు, రాజేశ్వరి, వీరన్న,అంగన్వాడీ టీచర్లు ఝాన్సీ,ఉష,లక్ష్మి ్మ,విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.తొలుత ఫోక్సో చట్టం,బాలల హక్కుల పరిరక్షణ ప్రాధాన్యతను చాటుతూ రూపొందించిన ప్రచార పోస్ట ర్లు ఆవిష్కరించారు.


**అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు**

గవర్నమెంట్ మోడల్ రెసిడెంటల్ పాలిటెక్నిక్ కాలేజ్ మణుగూరులో అవుట్సో ర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు ఈ క్రింది తెలిపిన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి..

ఆఫీస్ అటెండర్స్-2, సెక్యూరిటీ గార్డ్స్ -2 స్వీపర్ -1, స్కావెంజర్ -1

**విద్యార్హతలు:** అటెండర్‌కి ఏడో తరగతి, సైకిల్ తొక్కడం రావాలి.. సెక్యూరిటీ గార్డ్ కి 12వ తరగతి పాస్ ఎత్తు 160 సెంటీమీటర్లు ఉండాలి వయస్సు 18 నుండి 50 సంవత్సరాల మధ్యలో ఉండాలి. స్వీపర్ స్కావెంజర్లకు తెలుగు ఇంగ్లీష్ చదవడం రాయడం రావాలి. ఉద్యోగాల ఎంపిక విధానం : ఇంటర్వ్యూలో వచ్చిన మార్కులు , విద్యార్హతలో ఉన్న మెరిట్ మార్కులు ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని. అడ్రస్ : ఎం ఎన్ ఆర్ ఎంటర్ప్రైజెస్ ఆపోజిట్ ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ నవభారత్ సెంటర్ పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం సెల్ 9704151800

# భూక్యా బాల్య అకాల మరణం తీరని లోటు: పొదెం వీరయ్య



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త భూక్యా బాల్య అకాల మరణం కు సంతాపం తెలియచేయడానికి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య వారి ఇంటికి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూక్యా బాల్య మరణం భద్రాచలం పట్టణానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. వారి కుమారుడు భూక్యా కిరణ్ కు ధైర్యం చెప్పి, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం భూక్యా బాల్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా వెంకన్న, తమ్మల్ల వెంకటేశ్వర్లు, రౌతు నరసింహారావు, బానోత్ రాము, కొల్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, శీలం రామ్మోహన్ రెడ్డి, కాపుల శ్రీను (యేసు), బసవరాజు, లచ్చిరాం, బాలు, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల ధర్నాను జయప్రదం చేయండి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ**




**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం చిన్నఆర్లగూడెం ముఖ్య కార్యకర్తల సమావేశం కొరసారాంశెట్టి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ ఎంఎల్ మాసులైన ప్రజాపద్దా డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ.... ఈనెల 24వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న ప్రగతిశీల ఐక్య రైతు సంఘం చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, రైతు పంటల బీమాను అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలను దళారులు దండుకుంటున్నారని, అతి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని, రైతులకు రైతుల నెత్తిన మోయలేని అప్పుల భారం పెడుతున్నారని, దళారులు కొనుగోలు చేయడం వల్ల రైతులకు కింటాకు 1000 రూపాయలు నష్టం వస్తుందని అందుకనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాజేష్, నాగేశ్వరావు, పున్నమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల పర్యటించిన విపత్తు అధ్యయన బృందం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని సున్నం బట్టి, బుజ్జి గుప్ప గ్రామాలలో శనివారం విపత్తు అధ్యయన బృందం పర్యటించారు. ఈ మేరకు విపత్తుల కార్యచరణ, క్షేత్రస్థాయి పరిస్థితులు అధ్యాయనం కోసం ఇండియా హౌస్ ప్రతినిది బృందం, డిప్యూటీ కలెక్టర్ మురళి, జాహ్నవి సోనాల్ ఘోర్పే, సహజ వనరులు, పర్యవరణ వ్యవస్థ, అటవీ సంరక్షణ వాతావరణ మార్పుల నేపద్యంలోని అంశాలను పరిశీలించారు. సున్నం బట్టి వద్ద గోదావరిని వీక్షించారు. వరదల సమయంలో వ్యవసాయ పంట పొలాల ముంపు పై రైతులను అడిగి తెలుసుకున్నారు. భోజుగుప్పలో ఆదివాసిలు వారియొక్క ఆచార వ్యవహారాలు,వారికట్టు, బొట్టు, పండగలు గురించి అరిగి తెలుసుకున్నారు. వారు పండించే సాంప్రదాయ పంటలు, వంటకాలు రుచి చూసారు. ఇంకా వారికి ఎటువంటి సౌకర్యాలు కావాలి అన్న అంశంపై అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో దుమ్ముగూడెం ఎంపిడీఓ వివేక్ రాం , ఎం ఆర్ ఐ కల్లూరు వెంకటేశ్వర్లురావు, ఏపీఎం జగదీష్, పంచాయతీ సెక్రటరీలు,జీపిఏ లు, ఐకేపీసీసీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన కార్యవర్గం ఎన్నిక




**సారపాక, ప్రభాతవార్త:** సిఐటియు ఐటిసి పిఎస్పిడి ఎంప్లాయిస్ కాంట్రాక్టు కార్మికుల యూనియన్ సభ సారపాక సిఐటియు ఆఫీసులో కందాల వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పైన మోపుతున్న భారాలు గాని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కుల్ని పూర్తిగా తొలగించి నాలుగు లేబర్ కోడ్ల్ తీసుకొచ్చి కార్మికుల్ని బానిస బతుకులుగా చేయాలని చూస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని ద్విపట్టారు అందుకు కార్మికులందరూ ఏకం కావాలని, అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మిక సంఘాలు మొత్తం ఏకతాటి మీదకు వచ్చి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నూతన కమిటీని ఎన్నిక జరిగింది అధ్యక్షులుగా కందాల వెంకటరెడ్డి జనరల్ సెక్రటరీగా ఎస్కే పాషా ఎన్నికయ్యారు .ఈ కార్యక్రమంలో బత్తుల గోపాలరావు, మద్రి వెంకట్ రెడ్డి, బి రమేష్ ,సుధాకర్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియం రూపకల్పన అభినందనీయం

**- విపత్తు నిర్మూలన అధ్యయన బృందం**



**భద్రాచలం ప్రభాతవార్త :** గిరిజన తెగల గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబొట్లకు సంబంధించి కళాఖండాలు సేకరించి మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్ బుక్ పై పని చేస్తున్న ఇండియా హౌస్ బృందం సభ్యులు జాహ్నవి, పిడిసి డిప్యూటీ కలెక్టర్ మురళి, సోనాలి గాడ్గే అన్నారు. శనివారం భద్రాచలం పర్యటనలో భాగంగా ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియమును ఇండియా బృందం సభ్యులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుణ్ణంగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల జీవన విధానాలు రీసెర్చ్ చేయడానికి రావడం జరిగిందని, మ్యూజియంలోని కళాఖండాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు పనిముట్లు చాలా బాగున్నాయని, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతున్నట్లు ఇక్కడి కళాఖండాలు చూసినప్పుడే మాకు పూర్తిస్థాయిలో అవగ తమైందని అన్నారు. మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. అలాగే పాతతరం గిరిజనులు ఆస్వాదించిన గిరిజన వంటకాలు ఇప్పపువ్వు లడ్డులు, మిల్లెట్ బిస్కెట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని తెలుపుతూ గిరిజనులు సంస్కృతిని అంతరించిపోకుండా కాపాడుకోవాలని అన్నారు.




## భద్రాద్రి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన నిమిత్తం విరాళం



**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా గొల్లప్రోలుకు చెందిన సూరిబాబు నాగలక్ష్మి దంపతులు రూ. 1,49,000 విరాళంగా అందజేశారు. శనివారం శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసిన వీరు చెక్కును దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు గావించారు.

## విద్యాభివృద్ధికి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఎస్ జి టి ఉపాధ్యాయులు సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాల అభివృద్ధి మరియు హెచ్ఎం తో సమన్వయంతో ఉండి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు విద్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై శిక్షణ అందిస్తున్నట్లు ఈ శిక్షణను ఎస్జిటి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి హెచ్ఎం మరియు విద్యార్థులతో ఏ విధముగా సమన్వయం చేసుకొని విద్య బోధించాలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సామర్థ్య నిర్మాణ శిక్షణ ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన కోరారు. అలాగే జీపిఎస్ పాఠశాలలో చదువుతున్న గిరిజన చిన్నారుల మొదలుకొని ప్రైమరీ పాఠశాలల వరకు విద్యాభ్యాసం మెరుగు పరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి ఎస్ జి టి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా జీపిఎస్ పాఠశాలల్లో చదివే గిరిజన చిన్నారులతోపాటు ప్రైమరీ పాఠశాలల్లో చదివే పిల్లలకు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని గణితం ఇంగ్లీష్ తెలుగు పదాలు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 200 మంది ఉపాధ్యాయులు,10 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంఓ రమేష్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు ఎస్జిటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22:**

మణుగూరు మండలం పీవీ కాలనీ క్రాస్ రోడ్ లోని హనుమాన్ నగర్ లో గల శ్రీ అభయంజనేయ స్వామి వారి దేవాలయం నిర్మించి 33 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందు భాగంగా అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వూటుకూరు సత్యనారాయణ, నాని, అరవింద్, నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు



తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి సందర్భంగా బిజెపి భారీ ర్యాలీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 22:**

గిరిజన స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక సంస్కర్త బిర్సా ముందా 150వ జయంతి ఉత్సవ వేడుకల సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో కొమ్ముగూడెం గ్రామం నుంచి పడమట నరసాపురం గ్రామం వరకు ప్రధాన రహదారిపై నిర్వహించిన బైక్ ర్యాలీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ హాజరై ప్రసంగించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేసిన ధీరుడు, గిరిజనుడైన బిర్సా ముండా గొప్ప సామాజిక సంస్కర్త కూడా అని అన్నారు. బ్రిటిష్ పాలనకు మరియు మత మార్పిడులకు వ్యతిరేకంగా



ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. అదే విధంగా కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్ర చేస్తున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలుకూరు రమేష్, సత్యనారాయణ, బాలకిషన్, రామారావు, శ్రీను, చరణ్, బాబూలాల్, రవి పలువురు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు సేవలు మరువలేనివి...

**- అటవీ సిబ్బంది త్యాగాలు నేటి సిబ్బందికి స్ఫూర్తిదాయకం**

**- కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** అటవీ రేంజర్ చలమల శ్రీనివాసరావు సేవలు



మరువలేనివని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ అధికారి బి కోటేశ్వరరావు అన్నారు. చంద్రుగొండ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు మూడో వర్ధంతిని పునస్కరించుకొని శనివారం బెండలపాడు గ్రామ శివారు లోని ఎర్రబోడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీనివాసులు స్మృతి వనంలో మూడవ సంస్మరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ పరిధిలో ఉన్న ఎఫ్ఆర్వోలు, బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, కార్యాలయం సిబ్బంది, ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ డివిజనల్ అధికారి బి కోటేశ్వరరావు పాల్గొని. చలమల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శ్రీనివాసరావు అడవుల సంరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ, తమ విధులను నిర్వహించే క్రమంలో ప్రాణత్యాగం చేసి అటవీ సంపదను కాపాడటానికి వారు చూపిన ధైర్యం, అంకితభావం మరువలేనిది అన్నారు. అడవుల సంరక్షణ అనేది మానవాళి మనుగడకు చాలా అవసరమన్నారు. అటవీ సంరక్షణలో అటవీ అధికారులు విధి నిర్వహణలో ముఖ్యంగా అటవీ సంపదను కాపాడే క్రమంలో తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి త్యాగాలు చేశారన్నారు. వారి ఆశయాలను వమ్ము చేయకుండా అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సిబ్బంది తమ విధి నిర్వహణలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య, ఇతర రేంజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇంటి కల నెరవేర్చే బాధ్యత నాది

**- అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**



**చంద్రుగొండ ప్రభాతవార్త :** అర్హత కలిగిన పేదవారందరికీ ఇంటి నిర్మాణ కలను నెరవేర్చే బాధ్యత తనదేనని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం చంద్రుగొండ మండల పరిధిలోని తుంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న పేదోడి ఇంటికలను గత ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే నియోజకవర్గానికి 45 వేల ఇండ్లను మంజూరు చేయించి. త్వరితగతిన వేగంతో పనులు పూర్తి చేయించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్



రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చేతులమీదుగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రానివారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని త్వరలోనే అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, కేశబోయిన నరసింహారావు, బొర్రా సురేష్, ఇంజం అప్పారావు, ఆర్కే, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**- ఎపిఎం శ్రీనివాస్**

ఆళ్లపల్లి 22 నవంబర్ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆడబిడ్డలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో సోమవారం నిర్వహిస్తున్నామని ఏపిఎం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో సోమవారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మహిళలందరికి చీరల పంపిణీ కార్యక్రమం ఉన్నదని ప్రతి ఒక్క మహిళ పాల్గొనాలని చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని వారన్నారు. ప్రతి మహిళలు ఎవరు ఆ దైర్య పడవద్దని ప్రతి ఒక్క ఆడబిడ్డకు చీరలు అందుతాయని వారన్నారు.

## కేటీఆర్ పై కక్ష్య సాధింపు చర్యలు

**- బీజేపీ, కాంగ్రెస్ పార్టీ రెండు కలిసి కుట్రలు**

**- రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22:**



బీఆర్ఎస్ ను కట్టడి చేయడానికి కేటీఆర్ ని ఎదుర్కోవడానికి రేవంత్ రెడ్డి, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కక్ష య సాధింపు చర్యలను తీవ్రంగా ఖండింస్తున్నామని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు.ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్ లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడం తో కాంగ్రెస్ బీజేపీ లు బీ ఆర్ ఎస్ పార్టీ పై కలిసి కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేఖత వచ్చినపుడు, ఎలక్షన్ లు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్శన్ పాలిటిక్స్ చేస్తున్నాడని అన్నారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్ కాళేశ్వరం పై విచారణ పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారన్నారు. తెలంగాణ తెచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని మొదటి స్తానంలో నిలిపిన పార్టీని నాయకత్వాన్ని ఇబ్బందులు పెట్టడం దుర్మార్గమని అన్నారు. ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్ష యపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపిందన్నారు. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్ ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిందు కేటీఆర్ అని అన్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులను కట్టడి చేయగలం అనుకోవడం పొరపాటే అన్నారు. మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూనే ఉంటామని, ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందన్నారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది..మీరు చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

**ఆళ్లపల్లి 22 నవంబర్ ప్రభాతవార్త:** పల్లె గ్రామాలలో కూడా విద్యార్థులు ఆటలలోను క్రీడలలోను ఆణిముత్యాలు దాగి ఉంటాయని మర్కోడు గిరిజన ఆశ్ర పాఠశాల విద్యార్థి వివిధ క్రీడలలో రానించి జిల్లా స్థాయి వాలిబాల్ రాష్ట్రస్థాయికి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య వార్డెన్ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో అడవి రామారామరం గ్రామానికి చెందిన పాయం అనిల్ అనే విద్యార్థి ఐటీడీఏ కి సంబంధించిన మర్కోడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తు క్రీడలలోను ముందంజ ఉంటూ వివిధ క్రీడలలో విజయం సాధించి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో వాలీబాల్ పోటీలలో గెలుపొంది విజయం సాధించాడని నవంబర్ 26,27, 28, తేదీలలో వాలీబాల్ పోటీలకు రాష్ట్ర స్థాయికి ఎంపికయాడని రాష్ట్రస్థాయిలో కూడా మంచి విజయం సాధించాలని వారన్నారు.విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా వారి ప్రతిభను వెలుకు తీసేందుకు ఆదివాసి విద్యార్థులకు ప్రత్యేక క్రీడలను ఏర్పాటు చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఈటీ వీరభద్రం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా స్టోర్స్‌లో బాధ్యతలు స్వీకరించిన డివైఎస్ఈ వెంకటరమణ

**- సన్మానించిన కొత్తగూడెం సింగరేణి బిసి అండ్ ఓబీసీ ఎంప్లాయిస్**



**రుద్రంపూర్, నవంబర్ 22 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియా స్టోర్స్ కి అర్జీ 2 ఏరియా నుండి బదిలీపై వచ్చిన బీసీ అధికారి వెంకటరమణ డివై ఎస్ఈ నీ సింగరేణి బిసి అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య ఆధ్వర్యం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ... సింగరేణిలో బిసి అండ్ ఓబీసీ ఉద్యోగుల శాతం అధికంగా ఉన్నారు అని అన్నారు,కానీ వారికి ఆర్ఓఆర్ పద్ధతిలో అన్యాయం జరుగుతుంది అని తెలిపారు,మరియు అందరం కలిసికట్టుగా మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవడానికి అందరి మద్దతు కావాలని కోరారు,అదేవిధంగా రాష్ట్రంలో జరిగే 42 శాతం బీసీల ఉద్యమం లో కూడా అందరం పాలుపంచుకొని బీసీల ఐక్యతను చాటి సంపాధించుకోవడంలో సింగరేణి బిసి ఉద్యోగులు కూడా ముందుండి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, రాజాలపూడి సాంబమూర్తి, కమల్, కూసన నరేందర్, వేముల నరేష్, వినయ్, సుబ్రమణ్యం, పడాల కృష్ణ,అవినాష్, రాజేష్, ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధికారికి సన్మానం



**కొత్తగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రెటరీగా జిఎంగా పదోన్నతి పొందిన సిరికొండా వెంకటాచారి ని ఆయన చాంబర్లో కలిసి పూల బొకే , శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీసు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... డైనమిక్ సిఎండి బలరాం సింగరేణి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ను పూర్వ వైభవం తీసుకురావాలని పట్టుదలతోఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే సిఎండి సిబిఎస్ ని సింగరేణిలోప్రవేశపెట్టి కార్మిక పిల్లలకు నాణ్యమైన విద్యను అందే విధంగా ఇంగ్లీష్ మీడియం ప్రతి కార్మిక పిల్లలు నేర్చుకోవాలని ఆలోచనతో సింగరేణిలో సీబీఎస్ ని ముందు దృష్టితో ప్రవేశపెట్టడం జరిగినది. ఈ యొక్క సిబిఎస్ ని పగడ్బందీగా సింగరేణిలో ఇంప్లిమెంట్ చేయాలని నూతనంగా జీఎం పదవి వచ్చిన వెంకట చారి ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా సకినాల సమ్మయ్య , చెర్రీ పెల్లి నాగరాజు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయాలి

**- లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదు... తెల్చబడ్డారు**





**కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త:** భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో భట్టు జుంకీలాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన లంబాడి సంఘాల జాక్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, చైర్మన్ జి.ఎల్.ఎస్.జేఏసీ మాట్లాడుతూ... భద్రాద్రి జిల్లాలో 80 శాతం గిరిజన జనాభా ఉంటె జీవో 33 ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మన దేశంలో రాజ్యాంగం అమలు కాకముందు నుండి లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారనీ,స్వాతంత్రం అనంతరం కూడా షెడ్యూల్ తెగలుగానే గుర్తించబడి ఉన్నారు.తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదని చేర్చబడ్డారని గుర్తు చేశారు. ఏజెన్సీ గిరిజనులకు ప్రాణవాయువైన జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవను తీసుకువచ్చి ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలనీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం కావడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని గిరిజన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు.గోదావరి పరివాహక ప్రాంతమైన భద్రాద్రి జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించకపోవడం దారుణమని తెలుపుతూ సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను భద్రాద్రి జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలనీ కోరారు. అనంతరం పూర్తిస్థాయి జాక్ కమిటీని ప్రకటించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు బోడా లాలు నాయక్, సెక్రటరీ జనరల్ న్యాయవాది బానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్,గూగులోత్ రాజేష్,, లాకావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు శ్రీనివాస్ నాయక్, భూక్య వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ హలావత్ రామారావు, గుగులోత్ దేవీలాల్,మూడ్ బాలాజీ,నాయక్, ధరావత్ సురేష్ నాయక్,బర్మావత్ హరి నాయక్ ,లావూరి శ్రీనివాస్ నాయక్, మాళోత్ శివ నాయక్, బానోత్ దుర్గా ప్రసాద్ నాయక్ ,నూనావత్ రాంబాబు నాయక్, పాడియా నాగేశ్వరరావు , అధికార ప్రతినిధులు బట్టు జుంకీలాల్ నాయక్, వాంకుడోత్ తహతీ రామ్ నాయక్, రవి రాథోడ్ ఎన్నికయ్యారు.

## సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల స్టడీ టూర్

**- అడవుల సంరక్షణ మనందరి బాధ్యత**

**- తల్లాడ రేంజ్ ఫారెస్ట్ డిఆర్ఓ సురేష్ కుమార్**





**చంద్రుగొండ, ప్రభాతవార్త:** అడుగుల సంరక్షణ మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడితే పర్యావరణానికి ఎటువంటి ముప్పు వాటిల్లదని తల్లాడ ఫారెస్ట్ రేంజ్ డిఆర్ఓ పి సురేష్ కుమార్ తెలిపారు. శనివారం చంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్నపాలెం సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు స్టడీ టూర్ లో భాగంగా బెండలపాడు అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సురేష్ కుమార్ విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ పలు విషయాలను తెలియజేశారు. ప్రధానంగా కాలుష్యం బారిన పడుతున్న పలు పట్టణాలలో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని పల్లెలలో అటవీ ప్రాంతం దగ్గర్లో ఉన్న వారికి తగినంత ఆక్సిజన్ లభించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు అడవుల ఉపయోగాన్ని తెలియజేశారు. వైల్డ్ లైఫ్ ఎక్స్పర్ట్ సుజిత్ మాట్లాడుతూ బెండలపాడు అటవీ ప్రాంతంలోని కనిగిరి గుట్టల్లో అనేక రకాల జాతులైన పక్షులు వన్యప్రాణులు నివసిస్తున్నాయని తెలుపుతూ వాటి సంరక్షణకు అడవుల పెంపకం తప్పనిసరి అని తెలియజేశారు. తల్లాడ రేంజ్ పరిధిలోని ఎఫ్ ఆర్ ఓ జి ఉమా ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లు నాగరాజు లావణ్య నవీన్లు పాల్గొనగా. సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లతా, కోఆర్డినేటర్ ఆఫ్రిది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యార్థికి ఆర్థిక సాయం...



**పాల్వంచ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త:** తల్లితండ్రులను కోల్పోయి అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటున్న విద్యార్థికి అజ్జుకి ఆర్థిక సాయం చేసారు. అజ్జు సైకిల్ షాప్ లో పని చేసుకుంటూ ఓపెన్ గా టెన్త్ ఎగ్జామ్స్ రాసి పాస్ అయ్యాడు, నీట్స్ ఐటిఐ లో జాయిన్ అయి ప్రిన్సిపల్ దేవీలాల్ గారి సహకారంతో పని చేసుకుంటూ చదువుకుంటున్నాడు. అయితే పరీక్ష ఫీజులు కట్టడానికి ఫీజు కట్టాల్సి వచ్చినప్పుడు ఇబ్బంది పడుతున్నాడు. ఈసారి కి మాత్రం ఈ విషయం నా దృష్టికి తీసుకొని వచ్చాడు, వస్తే నీట్స్ ఐటిఐ ప్రిన్సిపాల్ దేవీలాల్ తో మాట్లాడి, చాలావరకు ఫీజు తగ్గించి మిగతా ఫీజు ని నేను అనగా చలవాది ప్రకాష్ ను , నా మిత్రుడు ఆడెపు నాగరాజు ఇద్దరం కలిసి ఫీజు చెల్లించాము. ఆ బాబుకు చదువు విషయంలో ఏ సహాయం కావాలన్నా చేస్తాము అని తెలియజేశారు.

## మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ

**- అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**



**చంద్రుగొండ ప్రభాతవార్త:** మహిళల పట్ల గౌరవంతోనే తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం చంద్రుగొండ, మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చంద్రుగొండ మండలం తుంగారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని పేర్కొన్నారు ప్రతి మహిళకు గౌరవం దక్కాలానే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి , బొర్రా సురేష్, కేశబోయిన నరసింహారావు, ఇంజం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు సడలించి సిసిఐ పత్తి కొనుగోలు చేయాలి

**- రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిలిపివేయాలి**

**- మార్కెట్ కమిటీ ఎదుట సిపిఎం నిరసన ధర్నా**

మధిర నవంబర్ 22 ప్రభాతవార్త :

రైతుల పండించిన పత్తిని నిబంధనల పేరుతో సిసిఐ కొనుగోలు ప్రక్రియలో చేపడుతున్న విధానాలను విడనాడి రైతులకు మేలు జరిగేలా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటి యు ల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదుట నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రైతుల కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిచ్చం ఎత్తు కునేలా కుట్ర జరుగుతోందని అన్నారు. భారత కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం శుక్రవారం నుంచి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాల్సిన బాధ్యత కేంద్ర,




రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని కానీ కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ కఠిన నిబంధనలు విధించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయడం లేదని నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, మధిర వ్యవసాయ మార్కెట్ లో సిసిఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య జిల్లా ఉపాధ్యక్షులు తేలపోలు రాధాకృష్ణ సంఘ నాయకులు మంద సైదులు రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు , జిల్లా నాయకులు బోడేపూడి వీరభద్రం, సిఐటియు జిల్లా నాయకులు పడకండి మురళి కన్వీనర్ అన్నం వెంకయ్య నామాల శ్రీను నాయుడు శ్రీరాములు బాజినేని వెంకట నరసయ్య పెంటి వెంకట్రావు మరియు కార్మిక సంఘా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.




# టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి

బోనకల్, ప్రభాతవార్త :



ఈనెల 30వ తేదీన కల్లూరు పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. శనివారంజరిగిన బోనకల్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విస్తృత కమిటీ సమావేశాల్లో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ మరియు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల గురించి చర్చించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దాబాబు, మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, కోశాధికారి పి, నరసింహారావు, యఫ్ డబ్ల్యుఎఫ్ కన్వీనర్ నరేంద్ర సింహ, మండల కార్యదర్శులు అల్వాల నాగేందర్ ఉయ్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి గారు నా భూమిని కాపాడండి....

**- పట్టా ఉన్న నా భూమిని కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారు....**

**- డిప్యూటీ సీఎంకు మొరపెట్టుకున్న జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ....**

**- వెంటనే అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ భర్త నాగేశ్వరరావు కి చెందిన పెద్ద బీరవల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 382, 383, 384 లో ఎకరం 20 కుంటల భూమి ఉందని దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ డాక్యుమెంట్స్ తెలంగాణ పాస్ బుక్ ఉన్నాయని. అయితే జానకిపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు



నా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందుతూ శనివారం రోజున బోనకల్లు మండలంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని కలిసి నా భూమిని కాపాడండి అంటూ వేడుకొంది. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి స్పందించి అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నరసమ్మకు న్యాయం చేయాలని అక్కడున్న రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.

# నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి...

**- మధిర నియోజకవర్గ పరిధిలో 77 లక్షల చేప పిల్లల విడుదల లక్ష్యం..**

**- మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల సందర్భంగా డిప్యూటీ సీఎం**

మధిర, నవంబర్ 22 ప్రభాతవార్త :



మత్స్యకారుల ఆర్థిక స్వావలం మనకోసం రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందజేస్తున్న చేప పిల్లలను నిర్దేశిత లక్ష ్యం ప్రకారం నీటి వనరులలో విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మధిర పట్టణ శివారులోని పెద్ద చెరువులో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షి ంచాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా రుణ వేధింపులతో మహిళల ఆవేదన

**- భట్టి కాన్వాయ్‌ని ఆపి ఫిర్యాదు చేసిన గోవిందాపురం,ఆళ్లపాడు మహిళలు**

**- 10 లక్షల రుణానికి 15 లక్షలు వసూళ్లు చేస్తున్న అధికారులపై ఆగ్రహం**

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలో డ్వాక్రా రుణాల పేరుతో జరుగుతున్న వేధింపులు చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాయన్నపేట గ్రామానికి చేరుకోగానే ఆళ్లపాడు, గోవిందపురం గ్రామాలకు చెందిన మహిళలు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకుని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు సమసమూహంగా చేరి వినతిపత్రం అందజేశారు."మాకు 10 లక్షల రుణం మంజూరు చేశారు.. కానీ ఇప్పుడు 15 లక్షలు కట్టాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నరన్నారు. వసూలు పేరుతో ఇంటి.. ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆరోపించారు. మా మీద అధిక వడ్డీలను బలవంతంగా మోపుతున్నారు" అని మహిళలు భట్టి విక్రమార్కకు తెలియజేసారు. వాస్తవ రుణం కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయడం చట్టవిరుద్ధం అని, దీనిపై వెంటనే విచారణ జరిపి, మహిళలను వేధిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి మహిళల ఫిర్యాదును జాగ్రత్తగా విని, తక్షణమే అధికారులను పిలిచి నివేదిక అందించారు.



# వధువు ను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం

**మధిర నవంబర్ 22 ప్రభాతవార్త:** ఈ నెల 26న వివాహ బంధంలోకి అడుగిడనున్న డిప్యూటీ సీఎం ముఖ్య అనుచరుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె రమ్యకృష్ణారెడ్డి ని శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశీర్వదించారు. ముందస్తు వివాహ వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నిండు నూరేళ్లు వివాహ బంధంతో సంతోషంగా జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షురాలిగా తోట

కొత్తగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందా అని.. ఎదురుచూసిన వారందరికీ అధిష్టానం గట్టి షాక్ ఇచ్చింది. పార్టీలో సీనియర్ నాయకురాలీగా ఉన్న తోట దేవి ప్రసన్నకు భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పదవి వరించింది. ఈ మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకుంది దీంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్



రుద్రంపూర్, నవంబర్ 22 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 35మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారి అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 35 దరఖాస్తులకు గాను 08 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 03 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు మరియు 24 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

## - జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త:

జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు దాటిన నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు, అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని లేనియెడల భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు కొత్తగూడెం క్రీడాకారులు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త:



ఈ నెల హైదరాబాద్ జింఖానా స్టేడియంలో నిర్వహించిన ఎస్జిఎఫ్ స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ మీట్‌లో, కొత్తగూడెం లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. తమ ప్రతిభతో ముందుకు సాగుతున్న ఈ క్రీడాకారులు ఈ నెల నవంబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు హర్యానా రాష్ట్రంలోని భీమ్ స్టేడియం, భీవానిలో జరగనున్న జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. వారిని జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరంధాం రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాతీయ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించి జిల్లా గర్వాన్ని పెంచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఈటీ అరుణకుమారి, కోచ్ లు డి. మల్లికార్జునరావు, సుష్మా బాయి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక వితరణ...



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 22 ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో ఎక్స్ డైరెక్టర్ సింగరేణి కాలరీస్ డి .సత్యనారాయణ రావు పుస్తకాలు వితరణ చేసారు. సుమారు 5000 వైద్యానికి (డాక్టరేట్) సంబంధించిన పుస్తకాలు, ఇంజనీరింగ్ కి సంబంధించిన పుస్తకాలు విలువచేసే పుస్తకములను గ్రంథాలయానికి వితరణగా ఇచ్చి ఉన్నారు. వారికి గ్రంథాలయం తరఫున చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల పాఠకులు పాల్గొన్నారు.

# టూ టౌన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ రెహమాన్..





కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 22 ప్రభాతవార్త:

కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ శనివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ చేసినారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి, సిబ్బందికి విలువైన సూచనలు ఇచ్చినారు. గ్రామపంచాయతీ ఎలక్షన్స్ గురించి సిద్ధపడి ఉండాలని తెలియజేసినారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని, రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు.

# సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ ముఖ్యం...

## - ముగిసిన జమేదార్లకు పున:శ్చరణ శిక్షణా తరగతులు

కొత్తగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ అండ్ పిసి జమేదార్లకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగముగా కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన 13 వ జమేదార్ల పున:శ్చరణ శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైనింగ్ అధికారి ఎండి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, జమేదార్లు ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ గా కీలకపాత్ర పోషిస్తారని, యస్ పిసి ప్రధాన విధులలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ డ్రెస్, డ్యూటీ, హానర్ కోడ్ కఠినంగా పాటించేలా చూడాలని, రోజువారి సెక్యూరిటీ సిబ్బంది విధులను మానిటరింగ్ చేస్తూ సరియైన రిపోర్టు పై అధికారులకు అందజేయాలని, సెక్యూరిటీ గార్డులు అందరిలో సత్ప్రవర్తన పొందేలా చూడాలని, నీతి నిజాయితీతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. జమేదారులు అందరిచే శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయానికి నిత్యవసరాలను వితరణ గావించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన బి దేవారెడ్డి, పి. మొండయ్య, వై శ్రీనివాస్ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్పోరేట్ వైద్యంలో జాప్యం లేకుండా చర్యలు

## - కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో వాట్సాప్ నెంబరు

## డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం: బలరామ్

కొత్తగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యలపై, సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగరేణిలోని దాదాపు అన్ని ఏరియాల నుంచి 40 మంది కార్మికులు ఛైర్మన్కు ఫోన్ చేసి వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి వీలుగా త్వరలో ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో అనుమతుల జారీ వేగంగా జరిగేలా, వైద్య సేవల విషయంలో జాప్యం లేకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్లో కార్పోరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం ఏరియాలో క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి స్థానికంగా కార్పోరేట్ వైద్య సేవలను అందించనున్నట్లు, త్వరలోనే దీన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. భూ గర్భ గనుల్లో ఉత్పత్తి పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పలువురు ఉద్యోగులు ఇచ్చిన సూచనలు బాగున్నాయని, వీటిపై సత్వరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈపీఫిట్టర్లకు పదోన్నతుల అంశంపైన సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఉద్యోగుల క్వార్టర్లలో సౌకర్యాల పెంపుదలకు సివిల్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. మెడికల్ బోర్డును ఈ నెలలో నిర్వహిస్తామని ప్రకటించారు. గైర్హాజరీలు చేసే ఉద్యోగులకు తోటి ఉద్యోగులుగా కౌన్సిలింగ్ ఇవ్వాలని తనకు ఫోన్ చేసిన కార్మికులకు సీఎండీ సూచించారు. సీఎండీతో మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ఉంటుందని తొలుత చెప్పినప్పటికీ కార్మికుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో కార్యక్రమాన్ని 6 గంటల వరకు కొనసాగించడం జరిగింది. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా 77వ రైజింగ్ ఎన్‌సిసి డే





**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 22, ప్రభాతవార్త:**

త్రివేణి పాఠశాలలో ఎన్ సి సి 77వ రైసింగ్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా 11 (టి) బి .ఎన్ ఎన్ సి సిఆఫీసర్స్, కమాండింగ్ ఆఫీసర్ కర్నూల్ ఎస్.కె భద్ర , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ..జాతీయ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) రైజింగ్ డే ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటారు. , క్యాడెట్లు క్రమశిక్షణ, నాయకత్వం దేశభక్తి విలువలను పెంపొందించే తమ నిబద్ధతను పునరుద్ఘాటించుకుంటారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తిని పెంపొందించాలనే లక్ష ్యంతోఎన్ సి సి ఏర్పడినందున దీనిని జరుపుకుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ , వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్, సందీప్, ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఏఎన్ ఓశ్యామ్ సింగ్ పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో ఉల్లాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 22, ప్రభాతవార్త:**

పాటలు, నృత్యాలు. సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్.బి.ఐ.టి. నూతన విద్యార్థులను ఆహ్వానించింది. శనివారం కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సి.యస్.ఈ., ఈ.సి.ఈ., ఈ. ఈ. ఈ. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, ఎదుగుదలను పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని అన్నారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి , ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్




కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, అమిత్ బింధాజ్, చరణ్ సింగ్, సుప్రియ, స్ఫూర్తి, పద్మావతి, మురళీ మోహన్, ప్రభాకర్, టిపిఒ యన్.సవిత పాల్గొన్నారు.

# నెల నెల వెన్నెల శతాబ్ద మాస వేడుకలను జయప్రదం చేయాలి

**- ఖమ్మం కళా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి**

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 22 ప్రభాతవార్త:**

అన్నా బత్తుల రవీందర్ నాథ్ సాంస్కృతిక సంస్థ ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే నెల నెల వెన్నెల కార్యక్రమం 100వ మాసానికి చేరుకుందని ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి కోరారు. శనివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100వ మాసం నెల వెన్నెల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని తెలిపారు ప్రతినెల ఒక నాటికను ప్రదర్శిస్తూ ప్రేక్షకుల ఆదరభిమానాలను పొందుతున్న నెల వెన్నెల కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. అన్న బత్తుల రవీంద్రనాథ్ సంస్కృతి సంస్థ అధ్యక్షులు సుబ్రమణ్య కుమార్ మాట్లాడుతూ ఖమ్మం కల్చరల్ సెంటర్ గా ఉండాలంటూ 2017 జూన్ నుండి ప్రతినెల నెల వెన్నెల కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు 100వ మాసం నెల నెల వెన్నెల కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నామని దీనికి పెద్ద సంఖ్యలో ప్రజల హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమాల్లో అనేకమంది సినీ నటులు




రాజకీయ ప్రముఖులు హాజరై ప్రతిష్టను పెంచారని ఆయన వివరించారు ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్న ప్రోత్సాకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చీకటి పువ్వు నాటికను ప్రదర్శిస్తున్నామని తెలిపారు కీర్తిశేషులు నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కార గ్రహీతలుగా డివిఎస్ నారాయణ వీరెల్లి సత్యం లకు అందజేస్తున్నామని తెలిపారు అలాగే కంచర్ల శ్రీనివాసులు సత్కరిస్తున్నామని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో కళ పరిషత్ కార్యదర్శి వేల్పుల విజేత ప్రజానాట్యమండలి నామ లక్ష్మీ ్మనారాయణ వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జాతి మనుగడ కోసం ప్రతి ఒక్కరు పోరాడాలి

**- బంజారా సంఘాల జేపీసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 22:జాతి మనుగడ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేపీసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండాలో జేపీసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా బంజారా జాతిలో ఉన్న ప్రతి ఒక్కరూ జాతి కోసం పోరాలని పిలుపునిచ్చారు. బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు అందరు ముందుకు రావాలని కోరారు. తుల్జా భవాని జాతరను ఘనంగా నిర్వహించుకునేందుకు బంజారా జాతి అంతా కలిసి రావాలని అన్నారు. బంజారాలకు అన్ని విధాలుగా బంజారా సంఘాల జేపీసీ పనిచేస్తుందని. జేపీసీ అందరికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. యువత జేపీసీలో భాగస్వాములై భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేయాలని కోరారు. మండలానికి చెందిన మూడు రమేష్ నాయక్. భూక్యా లలిత. నాగులకు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో కో.కన్వీనర్లుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో జేపీసీ వైస్ చైర్మన్ బానోతు వీరు నాయక్, మజీ ఎంపిపి మూడు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శులు కాన్సిరాం, కేశవ్, బానోత్ రమేష్. గుగులోతు మోహన్. బానోతు మోహన్, లావుడియా హనుమంతు, మురళి, స్రవంతి, రమేష్, బాలియా, హరికిషన్, భద్రం, జగదీష్, లక్ష్మి ్మ, రవి, వెంకటేష్. నాగు, సునీత, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## బస్ డిపో ఎదుట కార్మికుల ఆందోళన

**- రూ.2 కోట్ల విలువైన యూనియన్ భవనం అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి**

**- నిరసన వ్యక్తం చేసిన యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు**

**- సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు**



**ఖమ్మం నవంబర్ 22, ప్రభాతవార్త:**

ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల విలువ చేసే భూమి ని కాపాడేందుకు టిఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసనలో పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని,ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.






# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- మణుగూరులో ఇందిరమ్మ చీరల పంపిణీ

కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం


మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22:



మహిళలు ఆర్థికంగా ఎదగాలని, అన్నింటా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని,మంచి చేసే ప్రజా ప్రభుత్వానికి ప్రజా ఆశీస్సులు ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు మండలం అశోక్ నగర్ నందు గల కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆడబిడ్డలకు పుట్టింటి కానుక గా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళల గౌరవం, వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ మహత్తర సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు.18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ నెల 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల



మేరకు, ప్రతి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, ఆర్డీఓ స్థాయి అధికారిని ప్రత్యేక పర్యవేక్షకులుగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పార్టీలకు అంతీతంగా మహిళలకు చీరలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డీఎల్ పీ వో సుధీర్, ఎంపీవో వెంకటేశ్వర్లు , అడిషనల్ డీ ఆర్డీవో బండారి నరేష్ , డీ ఆర్ డీ వో జిల్లా అధికారి ఎం నాగార్జున్, ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనేనా, సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి సునీత, ఎం ఈ వో స్వర్ణ జ్యోతి , సీడీపీవో జయలక్ష్మి ఇ. ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ గారు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుర్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

- ప్రజా ఉద్యమాలలో మణుగూరు పాత్ర కీలకం
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య
- పరిశ్రమల పరిరక్షణ, ఉద్యోగుల భద్రత కోసం

మిలిటెంట్ పోరాటాలు

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :




నేడు, రేపు జరగబోయే సిఐటియు4వ జిల్లా మహాసభలు మణుగూరు మండలం కిన్నెర కళ్యాణ మండపంలో జరుగుతున్నాయని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు, కార్యచరణ రూపొందించేందుకే మహాసభలు నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల సహకారంతో మహాసభలు నిర్వహించబడుతున్నాయి అన్నారు అమరజీవి కూకట్ల శంకర్ నగర్ లో ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో మహాసభలు నిర్వహించ బడతాయని అన్నారు. మణుగూరు ప్రజలు వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు కీలక పాత్ర అని అన్నారు. ఈ మహాసభలో తీసుకొనే భవిష్యత్ కార్యాచరణ, నిర్ణయం ఉద్యమాలకు రూపకల్పన చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో 1978 నుండి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరులో సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించినదని అన్నారు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమస్యలతో ఉన్నారని తెలిపారు. మధ్య భారత దేశంలో ఖనిజ సంపాదన కార్పొరేట్ సంస్థలైన ఆదాని, అంబానీలకు దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్కౌంటర్లు నిర్వహిస్తున్నారని అన్నారు కొత్త పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించడం జరుగుతుందనిసిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి అన్నారు.అపారమైన ఖనిజ సంపద ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జి సిఐటియు జిల్లా మహాసభలలో కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభలకు సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,రాష్ట్ర కార్యదర్శి మధు ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. 38 సిఐటియు అనుబంధ రంగాల నుండి 23 మండలాల నుండి 500 మంది ప్రతినిధులుఈ మహాసభలలో పాల్గొంటున్నారని తెలిపారు . సింగరేణి భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. జిల్లా మహసభ కార్యచరణ నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాంతంలో కార్మికులు ప్రజల సహకారంతో సిఐటియు , సిపిఎం ఆతిథ్య ఇస్తున్నారని అన్నారు.మహాసభ జయప్రదం కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నారని రాబోయే కాలంలో మూడు సంవత్సరాలు ఉద్యమాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు శక్తినిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటియూ సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సీ పీ ఎం మండల సెక్రటరీ సంత్రపల్లి సాంబ శివరావు,సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, జిల్లా నాయకులు ఉపతల నరసింహారావు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఏఐటీయూసీ ధ్యేయం

- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ)

అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22:




సింగరేణి మునుగడ కోసం కార్మిక హక్కుల కోసం సింగరేణి గుర్తింపుకార్మిక సంఘం ఎప్పటికి ఆ దిశలో ఆలోచన ఉంటుందని, సింగరేణి కార్మికుల శ్రేయస్సే ధ్యేయం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకే ఓసీ2 నందు నిర్వహించిన గేట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ జోక్యం వలన సింగరేణి భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుందన్నారు. కష్టపడి బొగ్గు ఉత్పత్తి తీస్తున్న కార్మికులకు హక్కులు కాపాడుతూనే సంస్థ అభివృద్ధికి ఏఐటీయూసీ పాటుపడుతుందన్నారు. సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై టాక్స్ మెడికల్ బోర్డు ఏర్పాటుతో పాటు మారుపేర్ల సమస్యలు పెండింగ్ లో వున్న తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై రామ్ గోపాల్, శనిగరపు కుమారస్వామి, ఎం .వి . రామ నర్సయ్య, మేకల ఈశ్వర్ జి. పుల్లారావు, బి. సురేందర్, ఆడప రాజశేఖర్, దాట్ల సందీప్ బి. రవికుమార్ సుదీప్, ఎన్. సతీష్, మల్లయ్య, అలీ, సుధాకర్, అజీజ్ నరహరి, దాసరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధే ధ్యేయం

- పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22:



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామం లో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పరిపాలన మరింత సులభతరం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, పీఆర్ ఏ ఈ రామారావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో స్వర్ణ జ్యోతి , ఏఈవో లక్ష్మణరావు గారు, డి వాస్య నాయక్, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీంపాషా , 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

- పనులు త్వరగా పూర్తి చేయాలి...

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం పంచాయతీలో నిర్మాణం జరుగుతున్న బీసీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్స్ ను సందర్శించి పనులు జరుగుతున్న తీరును పర్యవేక్షి ంచి అధికారులకు తగు సూచనలు చేసి నాణ్యతగా నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## గెజిట్ చేసిన లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలి

**ఇల్లందు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త:**






ట్రేడ్ యూనియన్ సెంటర్ఆఫ్ ఇండియా టియుసిఐ ఆధ్వర్యంలో ఇల్లందు శనివారం కొత్త బస్టాండ్ సెంటర్లో, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ గెజిట్ పత్రాలను, దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ సి యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలుల్లోకి తెస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మన సార్వత్రిక సమ్మెలను నిరసన ఆందోళనలను ఖాతరు చేయలేదు. కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా పచ్చి అబద్ధం. వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చొప్పించారు. అందులో మచ్చుకు ఒక ఉదాహరణ అందరి దృష్టికి తెస్తున్నాం. ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లేఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారు. అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లేఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు. ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారు. ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు చాలానే అందిస్తున్నారు. వారానికి 48 గంటల పని పేరుతో, 8 గంటల పని నుండి 10 12 గంటల పని నుండి, అదనంగా చేస్తే ఓటిగా పరిగణించాలని అంటున్నారు. ఇది పచ్చి మోసం, అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత కార్మిక వర్గమంతా ఐక్యంగా మోడీ ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా నాయకులు, బోళ్ల సీతారాములు బొల్లి రవి కే వీరన్న పిల్లి మల్లేష్, వార శ్యామ్ భాజ్యా శీను, పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన జియంలకు సన్మానం

**ఇల్లందు అర్బన్, నవంబర్ 22, ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జి.యం (ఇ యం) ఓ.సి.పి.యస్ గా పనిచేస్తూ ఈ నెలలోపదవి విరమణ చేయనున్న డి.వి.యస్. సూర్యనారాయణ రాజు శనివారం ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం నందు జి.యం. వి.కృష్ణయ్య ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏజియం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం(యఫ్ ఏ) నాగలక్ష్మి శ్రీ, జే.కే.ఓ.సి మేనేజర్ పి.పూర్ణచందర్, చిన్నయ్య, రాందాస్, మహేశ్వర్ రావు, సుధాకర్, వెంకటేశ్వం రత్న, ఇతర అధికారులు పాల్గొనారు.


## శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఐటీడీఏపీవో రాహుల్

**ఇల్లందు అర్బన్ నవంబర్ 22, ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఎస్ జి టి ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన బోధన సామర్థ్యాల అభివృద్ధి అలాగే ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభ్యాసన ప్రక్రియలు పరిశీలించి పర్యవేక్షణ చేయడానికి సహకరించే విధంగా అందిస్తున్న ఈ శిక్షణను ఎస్జిటి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఇల్లందు వై టి సి కేంద్రంలో ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జిటి ఉపాధ్యాయులకు ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సామర్థ్య నిర్మాణ శిక్షణ ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఎస్ జి టి ఉపాధ్యాయులకు సులభంగా పాఠ్యపుస్తకాలు బోధించడానికి ఉపయోగపడుతుందని, దీనిని ఎస్ జి టి ఉపాధ్యాయులందరూ చక్కగా ఉపయోగించుకొని పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించడానికి దోహదపడుతుందని, విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఎస్జిటి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, కానీ కొన్ని పాఠశాలల్లో పనిచేసే ఎస్జిటి ఉపాధ్యాయులు పిల్లలకు ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు సరిగా బోధించడం లేదని అన్నారు. గిరిజన చిన్నపిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంబంధిత ఎస్జిటి ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చిన్నారులకు అర్థమయ్యే రీతిలో బోధించి వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, అక్షరాలు రాయడం చదవడంలో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. అలాగే మీ పాఠశాలల పరిధిలో కాంప్లెక్స్ హెచ్ఎం లకు సహాయకారిగా ఉండడానికి శిక్షణలో అందిస్తున్న మెలకువలను తప్పనిసరిగా పాటించి ప్రధానోపాధ్యాయునికి సహకారము అందించి గిరిజన విద్యాభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని అన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 292 మంది ఎస్ జి టి ఉపాధ్యాయులు, 14 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోడి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి శ్రీ, ఏటీడీవోలు రాధమ్మ, రమేష్, ఏసీఎంఒ రాములు, హెచ్ డబ్ల్యు ఓ లు, ఎస్ సి ఆర్ పిలు, ఎస్ జి టి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్ రావులను కలిసిన సంజీవ్ నాయక్



**ఇల్లందు, నవంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు లను బిఆర్ఎస్ నాయకుడు భూక్యా సంజీవ్ నాయక్ శనివారం హైదరాబాద్ లోని వారి స్వగృహాలలో కలిశారు. రాజకీయ అంశాలపై చర్చించినట్లు సంజీవ్ నాయక్ తెలిపారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సుభాష్ నగర్ విద్యార్థి ప్రతిభ

**ఇల్లందు, నవంబర్ 22, ప్రభాతవార్త:**



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలలో తెలుగు, ఇంగ్లీష్ రెండు మీడియాలలో తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలవడం తనకు చాలా సంతోషాన్ని కలిగిస్తున్నరని జిల్లా పంషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి యం. ఉమాశంకర్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలుగు మీడియం నుండి రేవంత్, సరస్వతి, భవ భావన, ఇంగ్లీష్ మీడియం నుండి వైష్ణవి, నిషిఖత, ఈశ్వర్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

## అన్ని విధాల గుర్తింపు సంఘం విఫలం



**ఇల్లందు, నవంబర్ 22, ప్రభాతవార్త:**

సింగరేణి బొగ్గు పరిశ్రమకు చిరస్థాయిగా మూలస్తంభంగా నిలిచిన ఇల్లందుపై గుర్తింపు సంఘం అన్ని విధాలుగా విఫలం చెందిందని ఐఎన్టీయుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన చెప్పిన ప్రకారం, జెకె 5 ఓపెన్ కాస్ట్ (ఓసి) పొడిగింపు ప్రాజెక్టుకు సంబంధించిన పోరాటాల్లో గుర్తింపు సంఘం కీలకంగా వ్యవహరించలేదని విమర్శించారు. అత్యవసరంగా అమలు కావాల్సిన ప్రాజెక్టు ఆలస్యమవుతున్నందుకు, ఎమ్మెల్యే కోరం కనకయ్యను తప్పుగా గురి చేస్తూ గుర్తింపు సంఘం అబద్ధ ప్రచారం చేస్తోందని విమర్శించారు. కార్యకర్తలతో కలిసి ఐఎన్టీయుసి అధినేతలు శ్రమపడ్డప్పటికీ జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టుకు అనుమతులు అందించడం ఎమ్మెల్యే సహకారంతో సాధ్యమైందని పేర్కొన్నారు. గుర్తింపు సంఘం గతంలో ఇల్లందులో ఉన్న 22 భూగర్భ గనులు అభివృద్ధిలో విఫలమైందని, కొత్త గనులను తెచ్చుకునే ప్రయత్నంలో కూడా ఏఐటీయూసీ నిరక్ష్యాన్ని చూపిందని పేర్కొన్నారు. కార్మిక హక్కుల విషయంలో కూడా గుర్తింపు సంఘం విఫలమని విమర్శిస్తూ, ఉద్యోగుల మాట వినకుండా విధులు నిర్వహించిన 32 ఆపరేటర్లను డిప్యూటేషన్ ద్వారా పంపడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణపై కూడా ఏఐటీయూసీ కారణమని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర మంత్రులు, సిఎండీ, యూనియన్ బాధ్యులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సమన్వయంతో కలిసి భవిష్యత్తు ప్రాజెక్టుల సాధనకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. మార్చి నెలలోపు పూసపల్లి ఓసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావాలని సూచనలు ఉన్నాయని, జెకె5 ఓసి టెండర్‌లో సింగరేణి సంస్థ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టీయుసి కేంద్ర జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, సెంట్రల్ నేత తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాఫర్, కొక్కు నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం

**పరిశీలించిన అడిషనల్ డిఆర్‌డిఓ రవి**

*దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో జరిగిన కాంప్లెక్స్ సమావేశాన్ని అడిషనల్ డిఆర్‌డిఓఎన్ రవి శనివారం తనిఖీ చేసి పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతిపైఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం జరిపారు. చేశారు. ఎంఇఓ లక్ష్మి శ్రీ ఆధ్వర్యంలోజరిగిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన విద్యార్థుల అభ్యసన స్థాయి,తరగతిలో వారి పురోగతి, బోధన అభ్యాసన పద్దతులపై చర్చనిర్వహించారు. 10వతగరతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్‌లను



చదివించి రాయించారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి వంట ప్రదేశాన్ని శుభ్రంగా ఉండాలనిసూచించారు. మెనూ ప్రకారం వంట ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల్లోఉపాధ్యాయులు సమన్వయంతో, ప్రామాణిక రిార్డులు నిర్వహిస్తూ విద్యార్థులప్రగతిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎంఇఓ కీసరి లక్ష్మి శ్రీ మాట్లాడుతూ పిఆర్‌ఎస్ 2025కోసం 3వ తరగతి విద్యార్డులను ప్రత్యేకంగా సిద్దం చేయాలని,మార్కులను ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులందరూ పాఠశాల నిర్వహణ, రికార్డులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మండలరిసోర్స్ పర్సన్స్ కే రమేష్ బాబు, బి రామకృష్ణ, వెంకటరమణ, రాంబాబు,ప్రభాకర్ రావు, రాంసాగర్, షారోని కుమారి, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## తుమ్మలను కలిసిన సత్తుపల్లి నాయకులు



*దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లినియోజకవర్గ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. దమ్మపేటమండలంలోని గండుగులపల్లిని మంత్రి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుడాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లినియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈక్రమంలోనియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, రోడ్లు, వెడల్పు, రానున్న పంచాయతీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిచే విధంగాప్రచారాం నిర్వహించాలని కార్యకర్తలకు, కాంగ్రెస్ నాయకులకు తుమ్మల ఆదేశాలు జారీ చేసి తగు సూచనలు చేశారు.

## లేబర్‌కోడ్ నోటిఫికేషన్ ప్రతుల దగ్ధం



*దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:*

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రద్దుచేసి పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌ల నోటిఫికేషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు దమ్మపేట మండలకమిటీ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేశారు. శనివారం జరిగిన ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూచట్టాలను సవరించేటప్పుడు కార్మిక సంఘాలను గాని, కార్మికులను గానిసంప్రదించకుండా అప్రజాస్వామిక పద్ధతుల్లో కార్మిక వర్గానికి హానికలిగించే విధంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు.కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేసి లేబర్ కోడ్లను రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, భోగ్యం సత్యం, రమేష్, నరసయ్య, దండు శ్రీను, ప్రసాద్, యుగంధర్, రాజు పాల్గొన్నారు.

## 5వ రోజుకు చేరిన నిరసన దీక్షలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:*

పేదల ఇళ్లను ఎటువంటి సమాచారం లేకుండా కూల్చేయటంతో పేద ప్రజలకు న్యాయంచేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 5వరోజుకు చేరుకుంది. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ అశ్వారావుపేట రెవెన్యూమోజాలో భూస్వాముల ఆధీనంలో ఉన్న కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఏవిధంగా వారికి కట్టబెట్టారో దానికి ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వోసమాధానం చెప్పాలని దానిని పక్కనపెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు చెందినప్రజలు నిర్మించుకున్న గుడిసెలను కూల్చేయటం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాగా నిరసన దీక్షకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తురక కాస్యసంఘం నాయకులు బాద్షా, సంఘం నాయకులు పాల్గొని మద్దతు తెలియజేశారు. పేదప్రజలు గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న తరుణంలో ఎటువంటిసమాచారం లేకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు అర్ధరాత్రి పేదల ఇళ్లపైదాడి చేసి వారి ఇళ్లను కూల్చే యడం దుర్మార్గపు చర్య అని, దీనిని మా సంఘంతరఫున తీవ్రంగా ఖండి స్తు న్నామని అన్నారు, సిపిఐ నాయకులు,కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, నష్టపోయిన ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలి



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త:*

విద్యార్థులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలని వ్యవసాయ కళాశాలఅసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం సత్తుపల్లిమండలంలోని రేజర్లకు చెందిన న్యూ సాంగ్ కమ్యూనిటీ స్కూల్ విద్యార్థులుఅధ్యాపక బృందంతో కలిసి స్థానిక వ్యవసాయ కళాశాలను సందర్శించారు. దీనిలోభాగంగా వారు వివిధ పంటలు ఎలా సాగు చేయాలి, బిందు తుంపర్ల సేద్యం, పెరటితోటలు ఎలా పెంచుకోవాలి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, ఇంకుడు గుంతలుతవ్వడం, పుట్టగొడుగులు పెంచడం, వివిధ రకాల కంపోస్టింగ్ పద్ధతులు గురించితెలుసుకున్నారు. కళాశాలో జరుగుతున్నటువంటి పంటల పెంపకం, ప్రయోగశాలలనుచూడడం వల్ల వారికి వ్యవసాయం పట్ల ఎంతో మక్కువ కలిగిందని విద్యార్థులుఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు డాక్టర్ నీలిమ,డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్ శ్రావిక, డాక్టర్ దుర్గ పాల్గొని సమన్వయ పరిచారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త:*



గ్యారెంటీల అమలుకై ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ జాతీయనాయకులు కెచ్చల రంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ధర్నాకుసంబంధించిన కరపత్రాలను స్థానిక మాస్ లైన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కెచ్చెల మాట్లాడుతూ ఆరు గ్యారంటీల హామీతో పాటు, అనేకవాగ్దానాలు చేసి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చి రెండేండ్లు దాటి ముచ్చటగా మూడో ఏట ప్రవేశించే సందర్భానడిశంబర్ 9న సంబరాలు జరుపుకోబోతున్నదని, సంబరాలు అంబరాన్ని తాకొచ్చేమో!కానీ ప్రజల బతుకులు మాత్రం మారలేదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలుఅమలు కాలేదని అన్నారు. పలు హామీలు అమలుకు నోచుకోలేదనాన్నరు. అనేకడిమాండ్లతో ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంజరుగుతుందని ఈ ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్, సత్యం, గంగ, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు చీరలు పంపిణీ

*దమ్మపేట రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త*



:స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఎమ్మెల్యే జారే ఆదినారాయణ డిఆర్డిఓ విద్యాచందన శనివారం ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఆడపడుచులకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సహాయక సంఘాలలో రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి మహిళలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. స్వయం సహాయ సంఘ సభ్యులకు బ్యాంకుల ద్వారా ఇన్సూరెన్స్ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపా రు.కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చినశెట్టి చిట్టిబాబు, కొయ్యల అచ్యుతరావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర వసంతం, కసాని ప్రసాద్, స్వయం సహాయక సంఘ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నేడు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

*దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:*

సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా నేడు అనగా ఆదివారం ఉదయం 8గంటలకు మండలంలోనిగుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అద్యక్షులు, కార్యదర్శులతో సమావేశంనిర్వహించనున్నట్లు జిల్లా సహాయ ఎన్నికల అధారటీ శనివారం ఓ ప్రకటనలోతెలిపారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ, వార్డు రిజర్వేషన్‌లగురించి చర్చించడం జరుగుతుందని కావున సకాలంలో పార్టీల బాధ్యులు హాజరు కావాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

*దమ్మపేట రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త :*

అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం దమ్మపేట మండలం మొండి వర్రె కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పునాది దశలో ఉన్న నిర్మాణాలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తానన్నారు. అనంతరం శ్రీరాంపురం, లింగాలపల్లి, జమిందార్ బంజర్ ,మందలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రూ :47 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం మన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

*దమ్మపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త :*

సత్య సాయి బాబా పుట్టినరోజు పురస్కరించుకొని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం ప్రాథమిక పాఠశాలలో 50 మంది పిల్లలకు ట్రస్టు ద్వారా అందించడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇంచార్జ్ గిద్దా కొండయ్య తెలిపారు. కార్యక్రమంలో తంబళ్ల రవి, సంగం పోతురాజు, సోయం వెంకటేష్, రావుల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాడల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

*వైరా రూరల్ నవంబర్ 22 ప్రభాత వార్త*

వైరా రూరల్ మండలంలోని దళిత వాడల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు వైరా రూరల్ మండల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మండల నాలుగవ మహాసభ ఈనెల 28 తారీఖున శుక్రవారం ప్రజా సంఘాలు కార్యాలయం బోడిపుడి భవనం వైరా కేంద్రంలో జరుగుతున్నది ఈ యొక్క కార్యక్రమం జయప్రదం కావాలని కోరుతూ మండలంలోని దళితవాడల్లో గ్రూపు మీటింగ్లు ద్వారా ప్రచారం నిర్వహిస్తూ వివిధ గ్రామాల్లో ని సిరిపురం పినపాక ఉప్పల మడక లింగన్నపాలెం దాచాపురం గరికపాడు గన్నవరం రెబ్బవరం తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆ యొక్క గ్రామాల్లో స్థానిక సమస్యల ను ఈ సందర్భంగా గుర్తించటం ప్రధానంగా ఎస్సీ దళితవాడల్లో అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక రేకుల షెడ్లు గుడిసెలలో అత్యంత దయానియా పరిస్థితిలో జీవిస్తున్నారని దళిత వాడల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు బయటకు వెళ్లలేక నిలువ ఉండి దాని వలన ఈగలు దోమలతో ఇబ్బంది పడుతూ అనేకమంది మలేరియా డెంగు వంటి జ్వరా లు వస్తున్నాయని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్లు చాలా గ్రామాల్లో సరఫరా కాక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని అంతేకాక దళితులు జీవించి ఉన్నంతకాలం సెంటు భూమిలేని వారిగా బ్రతకటం చనిపోయిన తర్వాత గౌరవప్రదంగా దహన సంస్కారాలు చేయుటకు బొందల గడ్డ స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళిత వాడకు రెండు ఎకరాల స్మశాన స్థలాలు కేటాయించాలని ఉన్న జీవోను అమలు చేయాలని తక్షణమే సంబంధిత అధికారులు దళితవాడలోని మౌలిక సౌకర్యాలు కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు లేని పక్షంలో



జరగబోయే మహాసభలో ఈ యొక్క దళితుల సమస్యలను ఎజెండాగా తీసుకొని ఉండగా చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకొని పెద్ద ఎత్తున దళితులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు జరగబోయే మహాసభకు మండలంలోని దళితులు దళితరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బాణాల శ్రీనివాసు రావు కెవిపిఎస్ మండల కార్యదర్శి మాగంటి తిరుమలరావు కెవిపిఎస్ మండల అధ్యక్షులు కారుమంచి జయరాజు తుమ్మల జాన్ పాపయ్య ముత్తమాల విజయరాజు ముత్తమాల బాబు బూర్గుల నాగభూషణం గరిడేపల్లి వెంకయ్య బూర్గు నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

*ఏన్కూరు,నవంబర్ 22, ప్రభాతవార్త :*

ఓం స్వామియే శరణం అయ్యప్ప అంటూ..అత్యంత నియమ నిష్టలతో నలబై ఒక్క రోజులు పాటు మండల దీక్ష చేసి..తెల్లవారు జామున బ్రహ్మ ముహూర్తంలో చన్నీటి స్నానం ఆచరించి..కటిక నేలపై శయనం చేసి నల్లనిదుస్తులు ధరించి అయ్యప్ప స్వా మిని ప్రతిరోజు కొలిచిన అయ్యప్ప మాలధారులు ఇరుముడి మహోత్స వం ఘనం గా జరిగింది. ఇరుముడిని నెత్తి మీద పెట్టుకొని కేరళ రాష్ట్రములోని పత్తినం తిట్ట జి ల్లాలోని సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉన్న హరిహరి సుతుడైన శ్రీ శబరిమల అయ్య ప్ప స్వామి దర్శనమునకు పయనమయ్యారు. మండల కేంద్రమైన ఏను కూరులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఇరవై మంది అయ్యప్ప స్వాముల కు గురు స్వామి సీతారామయ్య స్వామి ఆధ్వర్యములో ఇరుముడిని కట్టినారు.అ య్యప్ప స్వాములను శబరిమలై సాగనంపేందుకు అయ్యప్ప మాలదారుల కుటుం బ సభ్యులు.. స్నేహితులు..బంధువులు అధిక సంఖ్యలో



పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి చేరుకొని వారంతా ఓం స్వామియే శరణం.. శరణం అయ్యప్ప అంటూ నామస్మరణ చేయడంతో ఆ ప్రాంతమంతా స్వామివారి నామస్మరణతో మా రుమ్రోగింది.అయ్యప్ప మాలదారులకు ఇరుముడిని గురు స్వామి కడుతున్నప్పు డు..స్వాములు..భక్తులు చేసిన అయ్యప్ప స్వామి నామస్మరణ..అయ్యప్ప నామం మధురమయ్య.. స్వామి పాదం శరణమయ్యప్ప అంటూ భక్తి పారవశ్యములో ము నిగిపోయారు. శిరస్సు మీద ఇరుముడులు స్వీకరించిన అయ్యప్ప స్వామి మాల దా రుల ఇరుముడిలో శ్రీ శబరిమల అయ్యప్ప స్వామికి కానుకలు వేసి స్వామి వారి పా దములను నమస్కరించి భక్తి పారవశ్యంలో తేలియడారు.దీంతో ఆలయ ప్రాంగణ మంతా భక్తులతో పండుగ వాతావరణం సందడి నెలకొంది.అయ్యప్ప స్వాములు శ్రీ శబరిమలై హరిహర సుతుడైన అయ్యప్ప స్వామి దర్శనమునకు బయలుదేరినప్పు డు వారి బంధువులు ఘనస్వాగతం పలికారు.ఇరుముడులు కట్టుకున్న అయ్యప్ప స్వాములు అంతా ఒక్కొక్క స్వామి నెత్తి మీద పెట్టుకొని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం నుండి ర్యాలీగా బయలుదేరి.. ప్రధాన సెంటర్ మీదుగా అయ్యప్ప స్వామి జ్యోతిని వెలిగించుకొని..శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వరకు కొనసాగింది.అయ్య ప్ప స్వాములు అంతా శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకొని..హరిహరతుడైన శ్రీ శ బరిమల అయ్యప్ప స్వామి దర్శనముకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో అ య్యప్ప స్వాములు శివ స్వామి,బ్రహ్మచారి స్వామి,కూరాకుల రామారావు స్వామి, కన్నయ్య స్వామి,రాజేష్ స్వామి,చంద్రశేఖర్ స్వామి,బంటి స్వామి,నాగేశ్వరావు స్వామి,అరుణ్ స్వామి, కోటచారి స్వామి,గోపి స్వామి,హర్షవర్ధన్ స్వామి,తేజ మణి కంఠ స్వామి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) సత్తా చాటాలి

*వైరా టౌన్ నవంబర్ 22 (ప్రభాత వార్త)*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేసి సిపిఐ(ఎం) సత్తాను చాటాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం వైరా బోడేపూడి భవన్‌లో జరిగిన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ(ఎం) ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థలకు కావాల్సి న అధికారాలు, నిధులు, విధులను ప్రభుత్వాలు సంపూర్ణంగా కేటాయించకపోవడం వలన పంచాయతీలు అభివృద్ధిలో వెనుకబడుతున్నాయని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నాయని అన్నారు.గ్రామీణ అభివృద్ధి సిపిఐ(ఎం) గెలుపుతోనే సాధ్యమని, పల్లెలు-తండాలు అభివృద్ధి చెందేందుకు ప్రజలు పోరాడే వారిని గెలిపించాలని భూక్యా వీరభద్రం కోరారు. అలాగే సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న అనవసర నిబంధనలను తొలగించాలని, వరి కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసి బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బానోతు బాలాజీ, తోట నాగేశ్వరరావు, వజ్జా రామారావు, బాదావత్ శ్రీనివాస్, కొండబోయిన ఉమావతి, ఏర్పుల రాములు, తూము సుధాకర్, బోయినపల్లి శ్రీనివాసరావు, బానోత్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి

*ుకామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక కృషి ఫలించింది.ి టేకుల తండా, సూ ర్య తండా మీదుగా పాత లింగాల స్టేజి మిల్లు వరకు ఎట్టకేలకు బీటి రోడ్డు మం జూరు అయింది. అట్టి పనులు ప్రారం భించేందుకు చర్యలను వేగవంతం చేశా రు.పైలాన్ ను తాళ్ల గూడెం వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఆవిష్క రించి పనులను ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

దీంతో గత పది ఏళ్లుగా ప్రజలు,ప్రయా ణికులు, రైతులు, వాహనదారులు పడు తున్న బాధలు తొలగిపోనున్నాయి.తాళ్ల గూడెం రోడ్డు నుండి టేకుల తండా,సూ ర్య తండా,పెంజరమడుగు,పాత లింగాల రైస్ మిల్లు వరకు ఉన్న బిటి రోడ్డు గుంట లతో అధ్వానంగా తయారై ప్రజలు ఇబ్బం ది పడుతుండటంతో ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతిని ధులు,కార్యకర్తలు ఎమ్మెల్యే కోరం కనక య్య దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి ప్రభుత్వపరంగా బిటి రోడ్డు మంజూరు చేయించడం జరిగింది.దీంతో అన్ని గ్రామాల ప్రజలు,మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,మండల కాంగ్రెస్ కమిటీ ఎమ్మెల్యే కనకయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## పంచాయితీ ఎన్నికల ప్రక్రియలో రిజర్వేషన్లు ఖరారు!

*కారేపల్లి నవంబర్ 22 ప్రభాత వార్త*

సింగరేణి మండలం లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పంచాయితీలలో వార్డులు సర్పంచుల రిజర్వేషన్ ప్రక్రియ శనివారం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నేతల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా వార్డుల రిజర్వేషన్లు నిర్ణయించారు.



సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలలో356 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు చేశారు . సింగరేణి భాగ్యనగర్ తండా పంచాయతీలలో 12 వార్డులు ఉండగా అనేక పంచాయతీలలో 8 నుండి 10 వార్డులు ఉన్నాయి .సింగరేణి మండలంలో 41 మండల పరిధిలోని గ్రామపంచాయతీలో కారేపల్లి మినహా 40గ్రామపంచాయతీలు ఏజెన్సీ గ్రామపంచాయతీలు. దీంతో సర్పంచుల రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగే అవకాశం ఉంది అయితే కారేపల్లి గ్రామపంచాయతీ మాత్రం జనరల్ అభ్యర్థులకు కేటాయింపు జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. కాగా ఆ ప్పాయి గూడెం ఎస్సీ రిజర్వేషన్ కానున్నది. మిగతా పంచాయతీలలో ఎస్టి రిజర్వేషన్ల ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. సర్పంచుల రిజర్వేషన్లు ఆర్డీవో సమక్షంలో జరుగుతాయి. పంచాయతీ రాజ్ జీవో 46 ప్రకారం.మొత్తం రిజర్వేషన్లు 50!! మించకూడదు. దీని కనుగుణంగాఎస్టీఎస్సీ బీసీమహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయవలసి ఉంటుంది. సర్పంచ్ రిజర్వేషన్కు కోసం 2011 జనగణన డేటా వినియోగించాల్సి ఉంటుంది. మునుపటి ఎన్నికల్లో రిజర్వ్ చేసిన వార్డులు/గ్రామాలు అదే కేటగిరీకి మళ్లీ రిజర్వ్ చేయరాదు. వందకు వంద శాతం ఎస్టీ గ్రామాల్లో అన్ని వార్డులు, సర్పంచ్ స్థానాలు ఎస్టీలకు మాత్రమే రిజర్వ్ చేయాలి. ఎస్టీ రిజర్వేషన్లను మొదట ఖరారు చేసి, తరువాత ఎస్సీ నుంచి బీసీ కేటాయింపు జరపాలి. మహిళల రిజర్వేషన్ అన్ని కేటగిరీలలో ప్రత్యేకంగా లెక్కించి అమలు చేయాలి. అధికారికంగా ఎన్నికల నోటిఫికేషన్ కోసం రాజకీయ పార్టీలు వేచి చూస్తున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



*కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని కోటమ్మ ఇటీవల మరణించారు.శనివారం జరిగిన దశ దిన కర్మ కార్యక్రమం లో మాజీ జడ్పీ టీసీ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని కోటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.మృతురాలి కుటుంబసభ్యులను,బంధువులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జేసారు.బీసీ,ఎస్సీ,ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కాంగ్రెస్ పార్టీని అందరూ స్థానిక సంస్థల ఎన్నికల లో గెలిపించుకోవాల్సి న అవసరం ఉంద ని కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలతో ఇ ష్టా గోష్టి లో మల్లిబాబు యాదవ్ మాట్లా డారు.ఈ కార్యక్రమంలోబానోత్ నరసింహ నాయక్,మేకపోతుల మహేష్,మృతురా లికుమారులు బొమ్మగానే ఉపేందర్,బొ మ్మగాని రమేష్,బొమ్మగాని శంకర్,బొమ్మ గాని సురేష్,సుమలత,బొమ్మగాని పిచ్చ య్య,గురవయ్య,శ్రీను,సురభి రమేష్,నాగే శ్వరరావు,అనంతుల శ్రీను,పల్లె వెంకట్రా ములు, బోనేపల్లి బాబు తదితరులు పా ల్గొన్నారు.




## ఆర్యవైశ్య కార్పొరేషన్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా అత్తులూరి...

సత్తుపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాలువ సుజాత ఆదేశాలతో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా విశ్రాంత ఉపాధ్యాయులు అత్తులూరి పురుషోత్తం ని నియమించినట్టుగా ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ శనివారం తెలియజేశారు. ఈ మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ విజయకుమార్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన అత్తులూరు పురుషోత్తం ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తనకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జిగా అవకాశం కల్పించిన కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాలవ సుజాత కి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టారాగమయి దయానంద కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కీ ఇందుకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం కాంగ్రెస్ నాయకులకు అత్తులూరి పురుషోత్తం రావు ధన్యవాదాలు



తెలియజేస్తూ తన శక్తి మేర పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ద్వారా సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంగంఅధ్యక్షులు వందనపు సత్యనారాయణ, నీలాద్రి బోర్డ్ డైరెక్టర్ గంగిశెట్టి జగదీష్ కుమార్ ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ పోలిశెట్టి శ్రీ శివకుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు దోసపాటి ప్రసాద్, రతికంటి సత్యబాబు, పోకూరి కృష్ణ ప్రసాద్, పసుమర్తి గోపాలరావు ,అడపా సత్యనారాయణ, గుడిమెట్ల రామకృష్ణ, మామిడి రామారావు చుండూరు ప్రసాద్ కెసునీల్, ఆర్య సంఘ ప్రముఖులు దమ్మపేట మండల మాజీ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి హాస్పిటల్ ను తి గ్రేడ్‌గా అప్ గ్రేడ్ చెయ్యాలి...

సత్తుపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త :

సింగరేణి సంస్థ సత్తుపల్లి హాస్పిటల్ ను తి గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ ను శనివారంకలిసి వివరించారు. సత్తుపల్లి ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు వరుసలో ఉన్నందున 1100 మంది ఉద్యోగులు, 2500 మంది కాంట్రాక్ట్ కార్మికు వారి కుటుంబ సభ్యులు ఓసి ప్రభావిత ప్రాంతాల 12 గ్రామాలు వారికి సంబంధించిన ఆరోగ్య అవసరాలు ఉన్నందున సత్తుపల్లి ఏరియాలో ఉన్న



హాస్పిటల్ ను తి గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని రజాక్ కోరారు. హాస్పిటల్ నందు మౌలికవసతులతో పాటు, ఎక్విప్మెంట్ మెడికల్ పరికరాలు, డాక్టర్లను మెడికల్ సిబ్బందిని త్వరతిగతిన ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సీఎంఓ కి మెమోరాండం ఇవ్వడం ఇచ్చారు . వారు దీనికి స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందిని ఆయన అన్నారు. అలాగే ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమే విధంగా చూస్తామని రజాక్ తెలియజేశారు.

## కల్లూరు ఏసీపిగా వసుందర యాదవ్..

**- విధుల్లో జాయిన్ అయినా తొలి మహిళ ఐపీఎస్..**



విధుల్లో జాయిన్ అయినా ఏసిపి వసుంధర యాదవ్



సిపి ని కలిసిన వసుంధర యాదవ్

సత్తుపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త :

కల్లూరు సబ్ డివిజన్ ఏసిపిగా వసుంధర యాదవ్ ను ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఏసీపి అనిశెట్టి రఘు బదిలీ కావటంతో ఆయనశనివారం రిలీవ్ అయ్యారు. కల్లూరు సబ్ డివిజన్ లో తొలి మహిళ ఐపీఎస్ గా వచ్చిన వసుంధర యాదవ్ ఏసీపీగా సత్తుపల్లి కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా విధుల్లో జాయిన్ అయినా ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ను, బదిలీ అయినా ఏసీపీ అనిశెట్టి రఘు, సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, రూరల్ సీఐ ముత్తులింగం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు. ఏసీపీగా విధుల్లో జాయిన్ అయినాఅనంతరం ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ను వసుంధర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## వీర వెంకమ్మ దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ యువనేత మధుబాబు..

సత్తుపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన ముక్కాల నాగిరెడ్డి మాతృమూర్తి వీర వెంకమ్మ ఇటీవల మృతి చెందారు. స్వగ్రామైన గంగారంలో వీర వెంకమ్మ దశదిన కర్మ శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) హాజరై వీర వెంకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాగిరెడ్డి కుటుంబ సభ్యులను



మధుబాబు పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి జవహర్లాల్, ఎస్కె సుభాని, మొగిలిచర్ల భాస్కరరావు, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

కల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:

నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్పంచులు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. 50 రిజర్వేషన్ల మించకుండా లాటరీ పద్ధతి ద్వారా బీసీ అన్ రిజర్వాడ్ గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు సబ్ కలెక్టర్ శనివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశాలు మాట్లాడుతూ రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలు తెలిపారు పెనుబల్లి మండలంలో మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా 8 షెడ్యూల్ గ్రామపంచాయతీ లు ఉండగా వాటిలో నాలుగు స్త్రీలకు నాలుగు ఎస్టీ జనరల్ కు కేటాయించారు మిగిలిన 25 నాన్ షెడ్యూల్ పంచాయతీలలో ఎస్సి 5 ,బీసీ మూడు,ఆన్ రిజర్వుడు కు 13 సర్పంచులు కేటాయించారు సత్తుపల్లి మండలంలో 21 పంచాయతీలలో మూడు షెడ్యూల్ కేటగిరీకి కేటాయించగా మిగిలిన 18లో ఎస్టి మూడు ఎస్సీ నాలుగు బీసీ రెండుకు అన్ రిజర్వుడుకు తొమ్మిది



కేటాయించారు. కల్లూరు మండలంలో 23 గ్రామపంచాయతీలలో ఎస్టీ రెండు ఎస్సి 7 బిసి రెండు ఆన్వుడుకు 12 మంది సర్పంచులు ఉంటారు. తల్లాడ మండలంలో 27 గ్రామపంచాయతీలలో ఎస్టీ రెండు ఎస్సీ 7 బిసి 4 ఆన్ రిజర్వుడుకు 14 సర్పంచులు ఉండనున్నారు అదేవిధంగా మొత్తం 26 పంచాయతీలలో ఒక పంచాయతీ షెడ్యూల్ క్యాటగి మిగిలిన 25 లో ఎస్సీ 7 బీసీ నాలుగు అన్ రిజర్వ్ కింద 13 పంచాయతీలు కేటాయించారు ఏన్కూరు మండలంలో మొత్తం 25 షెడ్యూల్ ఏరియా గ్రామపంచాయతీలు ఉన్నవి వీటిలో 13 గ్రామపంచాయతీలు ఎస్టీ మహిళలకు 12 పంచాయతీలు ఎస్టీ జనరల్ కు కేటాయించారు మొత్తం 25 గ్రామపంచాయతీలలో ఒక పంచాయతీ షెడ్యూల్ కేటగిరికి మిగిలిన 26 పంచాయతీలలో ఎస్సీ 7 బీసీ 4 అండ్ రిజర్వుడుకు 13 పంచాయతీలను కేటాయించారు ప్రకటించిన రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన తర్వాత గజిట్ నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు సబ్ కలెక్టర్ విలేకరులకు తెలిపారు.

## ఇళ్ల స్థలాల కోసం పేదలు ఎదురుచూపులు....

**- ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న మధుబాబు...**

**- పదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఆర్డబ్ల్యూఎస్ స్థలం**

సత్తుపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందినవారు ఇళ్ల స్థలాల కోసం గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వానికి దరఖాస్తులు పెడుతూ ఎదురుచూస్తూ కళ్ళకు కాయలు కాస్తున్నాయి తప్ప వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రతి ఇంట్లో రెండు మూడు కుటుంబాల వారు పిల్లా జల్లాతో ఉంటూ ఇరికిరుకు గృహాల్లో జీవిస్తూ నానా అవస్థలు పడుతున్నారు . గత పదేళ్ల నుంచి ఇళ్ల స్థలాలు గాని, ఇల్లు గాని ఎవరో ఇచ్చిన దాఖలాలు లేవని నేడు ఇందిరమ్మ పాలన లో పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఇస్తూ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుండటంతో గంగారం గ్రామ నిరు పేద కుటుంబాలకు చెందినవారు గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి ప్రదాత, కాంగ్రెస్ మండల యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) నీ కలిసి తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని పలుసార్లు మొరపెట్టుకున్నారు. పేద కుటుంబాలు వారు ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవిస్తూ ఇబ్బంది పడుతున్న సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ దృష్టికి యువ నేత దాసరి మధుమోహన్ రెడ్డి తీసుకెళ్లి వివరించటం జరిగింది. నిరుపయోగంగా ఉన్న ఆర్డబ్ల్యూఎస్ స్థలం...గంగారం గ్రామంలోని దాసరి వీరారెడ్డి హై స్కూల్ సమీపంలో సర్వే నంబర్ 131 లో ప్రభుత్వ భూమి దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో మూడు దశాబ్దాల క్రితం ఆర్డబ్ల్యూఎస్ వారు త్రాగునీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా సుమారు దిగువ గ్రామాలైన 20 గ్రామాలకు పైగా ప్రజలకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. బేతుపల్లి నీటిని పైపుల ద్వారా రప్పించి ఫిల్టర్ బెడ్లు ద్వారా నీటిని శుద్ధిచేసి దిగు గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేవారు. క్రమేపిఈ పథకం గత పదేళ్ల నుంచి ఆస్తవ్యస్తంగా తయారయి ఎవరో పట్టించుకోక మూలనబడి నిరుపయోగంగా ఉంది. గ్రామంలో దాదాపు 200 పైగానిరుపేద కుటుంబాల వారు ఇళ్ల స్థలాలు లేక ఏళ్ల తరబడి ఇబ్బంది పడుతున్న పరిస్థితిని దాసరి మధుమోహన్ రెడ్డి దృష్టికి పలుసార్లు పేదలు తీసుకెళ్లడంతో నిరుపయోగంగా ఉన్న ఈ ఆర్డబ్ల్యూఎస్ దాదాపు నాలుగు ఎకరాల ప్రదేశాన్ని ఉపయోగంలోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల దృష్టికి తీసుకెళ్లి సాయి శక్తుల ఈ నిరుపయోగంగా ఉన్న ప్రదేశాన్ని నిరు పేదలకు ఇళ్లపట్టాలెప్పించిఉపయోగంలోకి తీసుకురావాలని పట్టుదలతో కృషి చేస్తున్నారు. పదేళ్ల నుంచి నిరుపయోగంగా ఉన్న ఈ ఆర్డబ్ల్యూఎస్ ప్రదేశాన్ని గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి తో పాటు (మధుబాబు) ఆయన బృందం కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు కోటమర్తి జవహర్లాల్ , ఎస్కె సుభాని, మొగిలిచర్ల భాస్కర్ రావు ,కోట శీను,లు శనివారం ఈ ప్రదేశాన్ని పరిశీలించారు. తను సంపాదించిన దాంట్లో కోట్లాది రూపాయలు గ్రామంలోని ప్రజలకు హెచ్చించి అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు )మా నిరుపేద కుటుంబాల వారికి నిలువ నీడ కోసం ఇళ్లపట్టాలు స్థలాలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని నిరుపేద కుటుంబాల వారు మధు బాబును వేడుకుంటున్నారు.

## 300 వార్డులకు రిజర్వేషన్ లు ఖరారు అఖిలపక్షం నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపిక

*నేలకొండపల్లి, నవంబర్ 22 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డుల రిజర్వేషన్ లను శనివారం అధికారులు ఖరారు చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అఖిలపక్షం నాయకుల సమక్షంలో వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. స్థానిక ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ ల పర్యవేక్షణలో మొత్తం 300 వార్డులకు గాను 36 ఎస్టీ, 64 ఎస్సీ, 54 బీసీ, 148 జనరల్ అభ్యర్థులకు ఖరారు చేశారు. వీటిలో 126 వార్డులను మహిళలకు రిజర్వ్ చేశారు. మండలం లోని 12 గ్రామ పంచాయతీలలో 7 వార్డులలో ట్రై ద్వారా ఎంపిక చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ లకు గతంలో కేటాయించిన స్థానాలు యధాతదాంగా ఉన్నాయి. బీసీల కు కేటాయించిన చోట్ల మాత్రమే ఆ రిజర్వేషన్లను చేశారు. కోనాయిగూడెం గ్రామంలో బీసీలకు ఒక్క వార్డు కూడ కేటాయించలేదు. రిజర్వేషన్ లను అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, కడియాల నరేష్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డితదితరులు పాల్గొన్నారు.




## మండలంలో పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

### ఎస్టీ లకు4, ఎస్సీ లకు 7, బీసీ లకు4, జనరల్ 1732 పంచాయతీలలో 15 స్థానాలకు మహిళలకు

*నేలకొండపల్లి, నవంబర్ 22 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండలం లోని గ్రామ పంచాయతీ సర్పంచ్ ల రిజర్వేషన్లను ఖమ్మం ఆర్డీవో శనివారం ప్రకటించారు. మొత్తం 32 గ్రామ పంచాయతీలకు గానుఎస్టీ లకు4, ఎస్సీ లకు 7, బీసీ లకు4, జనరల్ 17 స్థానాలను కేటాయించారు. వీటిలో 15 పంచాయతీలకు మహిళలకు రిజర్వేషన్ ను కేటాయించారు. రిజర్వేషన్ వారీగా వివిధ గ్రామ పంచాయ తీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కొత్తకొత్తూరు ఎస్టీ మహిళ,నాచేపల్లి ఎస్టీ మహిమండ్రాజుపల్లి ఎస్టీ,కట్టుకాచారాం ఎస్టీ,పైనంపల్లి ఎస్టీ మహిళ,ఆచార్లగూడెం ఎస్సీ మహిళ,చెన్నారం ఎస్సీ మహిళ, రామచంద్రాపురం ఎస్సీ,అనాసాగారం ఎస్సీ,బుద్ధారం ఎస్సీ,ముజ్జుగూడెం ఎస్సీ మహిళ,నేలకొండపల్లి బిసి మహిళ, చెరువుమాదారం బిసి,బోదులబండ బిసి, కోర్లట్లగూడెం బీసీ మహిళ, అమ్మగూడెం జనరల్ మహిళ, రాయగూడెం జనరల్, రాజారాంపేట జనరల్, ఆరెగూడెం జనరల్ మహిళ, భైరవునిపల్లి జనరల్ , రాజేశ్వరపురం జనరల్, అప్పల నరసింహాపురం జనరల్ మహిళ, సుర్దేపల్లి జనరల్ మహిళ, కోనాయిగూడెం జనరల్, గువ్వలగూడెం జనరల్ మహిళ, కొంగర జనరల్ మహిళ, ముఠాపురం జనరల్,తిరుమలాపురంతండా జనరల్, మంగాపురంతండా జనరల్ మహిళ, శంకరగిరి తండా జనరల్ మహిళ, సదాశివపురం జనరల్, అజయ్ తండా జనరల్ గా రిజర్వేషన్లు ఖరారైనాయి.



## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి.

### పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావ శివరామకృష్ణ.

*తిరుమలాయపాలెం, నవంబర్ 22(ప్రభాత వార్త)*

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని అని పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావ శివరామకృష్ణ అన్నారు.ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావ శివరామకృష్ణ,మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండారు సత్తిరెడ్డి చేతుల మీదుగా హస్నాబాద్ గ్రామానికి చెందిన ఏనే పెల్లి సోమయ్య కు రూ.55000 వేలు, కొప్పుల సందీప్ రెడ్డి కు రూ.60000 వేలు, మాగి ఉప్పయ్యకు రూ.42000 వేల, ముగ్గురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ..సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని అని వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్తిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, మద్దులపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, జేబీఎం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బానోత్ రమేష్,మండుల రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్

*వైరా రూరల్ నవంబర్ 22 )(ప్రభాతవార్త )*



వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడైన నూతి సత్యనారాయణకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి లభించింది బీసీ లో గౌడ సామాజిక వర్గానికి ఆ పదవి ఇప్పటివరకు దక్కలేదు.. ఈ అంశం కూడా ఆయన కలిసి వచ్చింది కార్యకర్తలకు అండగా నాయకులకు చేదోడు వాదోడుగా ఉంటున్న నూతి సత్యనారాయణకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పదవి లభించిందికాంగ్రెస్ పార్టీ ని ఎన్నో ఏళ్లుగా నమ్ముకున్న కార్యకర్తల్లో ఒకరైన ఖినూతికికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని పదవి ఎక్కింది ... పార్టీ కోసం పడిన కష్టం... నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి వున్నా నైజంకాంగ్రెస్ కష్టాల్లో ఉన్న సమయంలో కూడా పార్టీని పార్టీని వీడకుండా. కవచంలా నిలిచిన తీరు నూతి సత్యనారాయణకు కలిసి వచ్చింది నూతన సత్యనారాయణకు జిల్లా అధ్యక్ష పదవి రావడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు శ్రేణులు అభినందించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ మాట్లాడుతూ అంకితభావంతో కార్యకర్తల మనోభాలకు అనుగుణంగా నడుచుకుంటానని నాకు ఈ పదవి రావడం పట్ల ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు

## న్యూ లిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

*వైరా టౌన్ నవంబర్ 22 (ప్రభాత వార్త)*



చెన్నైలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటి మద్రాస్ యూనివర్సిటీ వారు ఆఫర్ చేసిన వివిధ రకాలైన లైఫ్ స్కిల్స్ కోర్సులను న్యూలిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థులు అంది పుచ్చుకొని. డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ప్రోగ్రామ్స్ కి సంబంధించిన. 52 మంది విద్యార్థులు 8 వారాల పాటు ఆన్లైన్ శిక్షణలో పాల్గొనగా అందులో 49 మంది విద్యార్థులు అత్యుతమ ప్రతిభను కనబరచి శిక్షణ సర్టిఫికెట్స్ ను పొందినందుకు కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు సర్టిఫికెట్స్ అందించి, అభినందించారుకరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు మాట్లాడుతూ, ఐ ఐ టి మద్రాస్ యూనివర్సిటీ వారు స్కూల్ ప్రోగ్రామ్స్ లో భాగంగా విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయుటకు అడ్వాన్స్ ప్రోగ్రామ్స్ అయిన డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ వంటి కోర్సులకు శిక్షణ ను ఇచ్చి, వారు అందించిన సర్టిఫికెట్స్ ఇంజనీరింగ్ పూర్తి అయిన తరువాత వివిధ కంపెనీలు వారు నిర్వహించే ఇంటర్వ్యూలలో ఈ సర్టిఫికేట్ చాలా ఉపయుక్తంగా ఉంటుందిని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు, డాక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ పి. భువన ప్రసాద్,

## లాటరీ ద్వారా వార్డుల మహిళ రిజర్వేషన్ ఎంపిక.

### అఖిల పక్షం సమక్షంలో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ...

### పంచాయితి రిజర్వేషన్లతో పాటుగా వార్డుల ప్రకటన...

### ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహ అభ్యర్థులు.

*తిరుమలాయపాలెం, నవంబర్ 22(ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది.ఎన్నికల కమిషన్ సైతం మూడు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించేందుకు సిద్ధమవుతుంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్ గా పోటీచేయాలని భావిస్తున్న ఆశావాహుల్లో ఉత్కంఠ రేకెత్తిస్తుంది.గ్రామ పంచాయితీల రిజర్వేషన్ తమకు అనుకూలంగా ఉంటుందో,ప్రతికూలంగా ఉంటుందోనన్న సందిగ్ధం పోటీదారుల్లో నెలకొంది.ఒక వేళ రిజర్వేషన్ కలిసి రాకపోతే త్వరలో జరిగే జడ్పీటీసీ,ఎంపిటీసీలకు పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**వార్డు సభ్యుల రిజర్వేషన్ లాటరీ పద్ధతిలో ఎంపిక..!**

తిరుమలాయపాలెం మండలంలో శనివారం లాటరీ పద్ధతిలో పంచాయితీ వార్డుల మహిళ రిజర్వేషన్ ఎంపిక పై అఖిల పక్షం నాయకులతో సమావేశం నిర్వహించారు.లాటరీ విధానం,రిజర్వేషన్ల కేటాయింపు పై ఆయా పార్టీల నాయకులకు ముందుగా అవగాహన కల్పించారు.అనంతరం తిరుమలాయపాలెం మండలాలకి సంబంధించి పంచాయితి వార్డుల్లో మహిళ రిజర్వేషన్ ఎంపిక కోసం చీటిలు రాసి డబ్బాలో వేసి వాటన్నింటినీ కలిపిన అనంతరం ఒక్కో చీటిని అఖిల పక్ష నాయకుల సమక్షంలో లాటరీ తీసి బహిరంగంగా రిజర్వేషన్ లను ప్రకటించారు.ఉన్నతాధికారులు జారీ చేసిన జీఓ ప్రకారమే వార్డుల మహిళ రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ కి ఈ వార్డుల రిజర్వేషన్ వివరాల నివేదిక అందిస్తామని తెలిపారు.తదుపరి జిల్లా కలెక్టర్ వాటిని పరిశీలించి గ్రామ పంచాయితీ రిజర్వేషన్లతో పాటుగా వార్డు సభ్యులు రిజర్వేషన్లు కూడా గెజిట్ ద్వారా ప్రకటిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు సిలార్ సాహెబ్,ఎంపీఓ రావు,ప్రభాకర్ రెడ్డి,సూపరింటెండెంట్ శారద,సీనియర్ అసిస్టెంట్ మీరా,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్,సిపిఎం,సిపిఐ, బిఎస్పీ,న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# రహదారులతోనే అభివృద్ధి



## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

## రఘునాథపాలెం మండలం శివాయిగూడెం నుంచి మంచుకొండ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన

**ఖమ్మం అర్బన్, నవంబర్ 22(ప్రభాతవార్త)**

రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారె మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు.చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో జీఎం పర్సనల్ సమీక్ష

**కొత్తగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త:**

సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ యొక్క జీవన్ ప్రమాన్ (డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్) రెన్యూవల్ ల గురించి చర్చించారు. ప్రతినెలా క్వార్టర్ కౌన్సిలింగ్, ఓఎస్ఎల్, సిపిఆర్ఎంఎస్ కార్డుల యొక్క రిపోర్టులను నిర్ణీత గడువులోగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కి మరియు గ్రాట్యుటీ చెల్లింపులకి సంబందించి ఏఎల్సి(సి) కి లెటర్లను పంపించాలని, సిపిఆర్ఎంఎస్ కార్డులను జారీచేసే ముందు ఉద్యోగి , వారి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలనీ అన్నారు. చెల్లించిన మొత్తం రుసుం ని సరిచూసుకోవాలని అదేవిధముగా కారుణ్య నియమకాలు మరియు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు శ్రీ కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్ ,అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# పొంచిన ప్రమాదం !



## జర జాగ్రత్త..!!..

## చీపురుగూడెం టూ చింతలతండా రోడ్..

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు మార్జిన్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 22**

మండల పరిధిలోని బేతాళపాడు గ్రామపంచాయతీ చీపురుగూడెం గ్రామం నుంచి చింతలతండా గ్రామపంచాయతీ లైన్ తండా వెళ్లే రోడ్డు అత్యంత ప్రమాదకరంగా తయారైంది. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు తారు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. రోడ్డుకు ఇరువైపులా వ్యవసాయ భూములు ఉండటంతో రైతులు, రైతు కూలీలు రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతేకాక పాపకొల్లు, గుండ్లరేవు, బేతాళపాడు మీదుగా చింతలతండా నుంచి సింగభూపాలెం, సుజాతనగర్, కొత్తగూడెం వెళ్లేందుకు ఈ రోడ్డు మార్గం ప్రజలకు మంచి అవకాశంగా ఉంది. ఆ ప్రాంత ప్రజలు అందరూ తమ అవసరాల కోసం సుజాతనగర్, కొత్తగూడెం పట్టణాలకు వెళ్లేందుకు ఈ మార్గం గుండానే ప్రయాణాలు సాగిస్తుంటారు. అంతేగాక బేతాళపాడు నుంచి కరివారిగూడెం మీదుగా కొమ్ముగూడెం వెళ్లేందుకు ప్రధాన రహదారి మార్గం ఇది. ఈ ప్రాంతంలోని తారు రోడ్డు గుంటలమయమై తారు పూర్తిగా లేచిపోయి రాళ్లు తేలింది. చాలా చోట్ల భారీ వర్షాల కారణంగా రోడ్డు మార్గం వరదకు కొట్టుకుపోయింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులు ఆదమరిచి ఉంటే కచ్చితంగా ప్రమాదం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. చీపురుగూడెం గ్రామం దాటిన తర్వాత వరి పంట పొలాల సమీపంలో రోడ్డు మార్జిన్ పూర్తిగా దెబ్బతిన్నది. రోడ్డు అంచుల వరకు పెద్ద లోతైన గోతులు ఏర్పడ్డాయి. ఈ రోడ్డు మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆ ప్రాంత ప్రజలు భయపడుతుంటారు. ఆ మార్గం వైపు ప్రయాణాలు చేసే వారంతా జాగ్రత్తగా వెళ్లాలని ముందుగానే చెప్పుకుంటూ ఉంటారు. అంటే ఆ మార్గం ప్రజలను అంతగా భయపెడుతోందని చెప్పవచ్చు. సంబంధిత శాఖల ఇంజనీర్లు చీపురుగూడెం నుంచి చింతలతండా, కరివారిగూడెం వరకు రోడ్డు మార్గాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## మహిళలు వృత్తి విధ్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకోవాలి...

## ఆర్థికంగా కుటుంబాలకు భరోసానివ్వాలి...

## జిఎం(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్

**కొత్తగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త:**

సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో శనివారం నాడు సుజాతనగర్ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగ కుటుంబ మహిళలు ప్రాజెక్టు ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని, కావున సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా ఈ రోజు సుజాతనగర్ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు చాలా విలువైనవని శ్రద్దగా నేర్చుకోవాలని కోరారు. ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు" ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఎ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, కొ ఆర్డినేటర్ పద్మావతి,శిక్షకులు ఇందుమతి, ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

## న్యూఇరా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

## వృద్ధులకు పండ్ల పంపిణీ

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 22, ప్రభాతవార్త:**



ఎన్.సి.సి డే సేవా కార్యక్రమంఎన్.సి.సి డే సందర్భంగా"సేవే ధర్మం" అనే తాత్విక భావనను ప్రతిబింబిస్తూ న్యూఇరా గ్రూఫ్ స్కూల్స్ ఎన్.సి.సి గ్రూఫ్ ఆధ్వర్యంలో జీవన సంధ్య వృద్ధాశ్రమంలో విశాల స్థాయి సేవా కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా డైరక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ ఎన్.సి.సి కేవలం ఒక క్రమశిక్షణా శిక్షణ సంస్థ మాత్రమే కాదు అని సమాజానికి సేవ చేసే నాయకులను తయారు చేసే వేదిక అని, యవతలో సానుభూతి, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను పెంచడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సహాయ పడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.వో. సంజయ్ కుమార్ భద్ర , ఏ.వో నవీన్ యాదవ్,ఏ.ఎన్.వో.అపురూపదేవి, సి.టి.వో కావ్య పాల్గొన్నారు.

# శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి స్వాములు ఇరుముడి ఎందుకు తీసుకెళ్తా రు ?

**శరణు ఘోషతో దయాంతరాలలోని కరుణను వెలికి తీసే సాధన. అయ్యప్ప దీక్ష..భక్తితో ఒక ముడి. .ఇరుముడితో వడివడిగా శబరిమల చేరుకునే భక్తులు.**

ఏన్కూరు,నవంబర్ 22, ప్రభాత వార్త

:కొరకొర కొరిగే చలిలో చన్నీళ్ల స్నానం..దుప్పట్లో కప్పుకునే రోజుల్లో భూతలశయన ము..మాట జారకుండా మాటి మాటికి అయ్యప్పస్వామిని తలుచుకోవడం..శత్రువు ల్లోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం..మండల దీక్షతో మనసును పునీతం చేసు కొ నే క్రతువు..శరణు ఘోషతో దయాంతరాలలోని కరుణను వెతికి తీసే సాధన అయ్యా ప్ప స్వామి దీక్ష..భక్తితో ఒక ముడి..శ్రద్ధతో మరోమూడి వేసి ఇరుముడిలో వడి వడి గా శబరిమల చేరుకునే భక్తులు..41 రోజులు దీక్షను నాలుగు కాలాలపాటు కొనసా గించే దక్షతను సాధిస్తారు.దక్షి ణాపదములో అయ్యప్ప దీక్షల కోలహాలం కనిపిస్తుం ది.ఒక్కరోజు చేసే వ్రతం కాదిది.ఒక్క పూట ఉండే ఉపవాసం అంతకన్నా కాదు! నల బై ఒక్కరోజులపాటు..కొనసాగించే ఆధ్యాత్మిక సాధన..అత్యంత నియమనిష్ఠలతో దీక్ష కొనసాగిస్తూ అలౌకిక ఆనందాన్ని పొందుతారు.నిత్యం అయ్యప్పస్వామి సేవ లో తరిస్తారు.దీక్ష ముగింపులో శబరిమలకు వెళ్లి అయ్యప్పను దర్శించుకుని పవి త్రులుగా తిరిగి వస్తారు.

దీక్ష తీసుకున్న అందరూ స్వాములే.. దీక్ష ధరించింది మొదలు..ఆవ్యక్తిని స్వామి అనడం నియమం.దీక్ష తీసుకున్న వ్యక్తి కూడా అందరినీ స్వామి అనే పిలుస్తాడు.నారుద్రో రుద్రమర్చయోత్ అంటుంది.మ హన్యాసం..రుద్రుడిగా మారి రుద్రుడిని ఆర్చించాలి.లేకపోతే శివారాధనకు అధికా రం ఉండదంటారు.అయ్యప్ప దీక్షకు ఇదే సూత్రం



వర్తిస్తుంది.దీక్ష దారుడు తాను స్వ యంగా స్వామిగా మారి అయ్యప్ప స్వామిని అర్చించడం ఇక్కడ ఉద్దేశం.తనలో.. ఎదుటి వారిలో ఉన్న పరమాత్మను గుర్తించి..తనను తాను స్మరించుకోవడం దీక్ష ద్వా రా కలిగే ప్రయోజనం.పరమాత్మగా భావిస్తున్న దేహాన్ని..దైవాన్ని ఎంత పవిత్రంగా ద ర్శిస్తామో..అంతా పవిత్రంగా చూసుకోవాలి.అందుకే కఠిన నియమాలు..పాటిస్తారు అయ్యప్ప స్వాములు.భూతల శయనం..ఆత్మ నిగ్రహాన్ని ఇస్తుంది.శీతాల స్నానం శారీరక శక్తిని ప్రసాదిస్తుంది.

స్వాతిక భోజనం జీవక్రియలను క్రమబద్ధీకరిస్తుంది.స్వామియే శరణం అయ్యప్ప..అయ్యప్ప దీక్ష ధరించిన వాళ్లు నల్లనిదుస్తులు ధరిస్తారు.అన్నింటినీ స్వీకరించే గుణ ము నలుపు రంగుకు ఉంటుంది.నలుపు తమో గుణానికి ప్రత్యేక.తనలోని తమో గుణాన్ని అదుపులోకి తీసుకురాగలిగిన దీక్ష దారుడి హృదయము పరమాత్మలో వి లీనం అవుతుంది.అయ్యప్ప స్వామి పూజలో ప్రధాన అంశం శరణు ఘోష..మండల దీక్షలో నిత్యం శరణు ఘోషతో హరిహర పుత్రుణిని కీర్తిస్తారు.భక్తి పార వంశ్యములో తన్మయుల అవుతారు.నవవిధ భక్తి మార్గాలలో శరణాగతి సత్వర ఫలదాయినిగా చెబుతారు.శరణాగతి వేడిన భక్తుల బాగోగులు స్వయంగా దేవుడే చూసుకుంటాడ ని విశ్వాసం.

అయ్యప్ప స్వామి దర్శనానికి ఇరుముడి తో బయలుదేరుతారు. మండల దీక్ష పూర్తయిన తర్వాత శబరిమలలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ద ర్శనానికి ఇరుముడి కట్టుకొని బయలు దేరుతారు.స్వాములు..ఇరుముడు అంటే రెండు ముడులు కలది.ఆ రెండు భక్తి.. శ్రద్ధ..ఇరుముడికి కట్టే తాడు ప్రణవం..భక్తి శ్ర ద్ధలతో సాధనతో పొందగలిగితే..స్వామి అనుగ్రహం లభిస్తుంది.ఇరుముడి ఒక భా గములో గురుస్వామి దేవుడికి సంబంధించిన సామాగ్రి ఉంచుతారు.రెండో భాగము లో నీళ్లు తొలగించిన కొబ్బరికాయలో ఆవు నెయ్యి నింపి ఉంచుతారు.జీవాత్మ పర మాత్మలను అనుసంధానం చేయడం ఇందులోని అంతర్యం.ఈ నేతితో స్వామివారి కి అభిషేకం చేస్తారు.ఇరుముడితో శబరిమలలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఉ న్న పద్దెనిమిది మెట్లు..ఎక్కి అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారు.

ఇరుముడి లే కుండా మెట్లు ఎక్కడానికి అర్హత ఉండదు.అయ్యప్పను అలౌకికమైన ఆనందాన్ని పొందుతారు భక్తులు.తర్వాత దీక్షాపరులు పుణ్యక్షేత్రాల మీదుగా ఇంటికి చేరుకుం టారు.ఇంటికి వచ్చిన తర్వాత తల్లితో మెడలో ఉన్న అయ్యప్ప స్వామిమాల తీయి ్నచుకుంటారు.ఏదైనా ఆలయంలో పూజారి చేతుల మీదుగా కూడా దీక్ష విరమణ చేస్తారు.దీక్షనిచ్చిన గురుస్వామితో దీక్ష విరమణ చేయించవచ్చు.దీక్ష విరమణతో మళ్లీ పాత అలవాటులకు లోబడితే అయ్యప్ప స్వామి దీక్ష ధారణ సార్థకం కాదు. మాల విరమించినా..నియమాలు లేకున్నా..వ్యక్తిత్వంలో వచ్చిన మార్పును కొనసా గించాలి.జీవితాన్ని మహోన్నతముగా తీర్చిదిద్దుకోవాలి. పద్దెనిమిది మెట్లకు..మెట్టు మెట్టు ప్రత్యేకం.శబరిమలలోని స్వామి అయ్యప్ప దర్శనానికి ముందు 18 మెట్లు ఎక్కాలి.దీనినే ప దునెట్టాంబడి అంటారు.అఖండ సాలగ్రామ శిలతో వీటిని పరశురాముడు నిర్మించా డని పురాణ కథనం..అయితే ఈ క్షేత్రాన్ని పరుశురామ క్షేత్రం అంటారు.ఈ మెట్లను



మానవుని స్థూల..సూక్ష్మ శరీరాలకు ప్రతీకగా చెబుతారు.అయ్యప్ప స్వామి మణి కంఠునిగా 12 ఏండ్లు పందలం రాజు దగ్గర పెరిగాడు.మహిషిని వధించిన తర్వాత అవతార పరిసమాప్తి చేశాడు.ఆయన శబరిగిరిలో చాలా ఉన్నతమైన స్థానములో కొలువు దీరడానికి వీలుగా నాలుగు వేదాలు..రెండు శాస్త్రాలు..అష్టదిక్పాలకులు.. విద్య..అవిద్య..జ్ఞానం..అజ్ఞానం..దేవత రూపాలు దాల్చి పద్దెనిమిది మెట్లు కాగా.. అయ్యప్ప వాటి మీద పాదాలు మోపుతూ..ఉన్నత స్థానాన్ని చేరుకున్నాడని పురా ణ కథనం.శాస్తారం ప్రాణమామ్యహం.. శివ..కేశవ సంయోగ రూపమై అయ్యప్పస్వామి యోగ..జ్ఞానమయ మంగళ మూర్తి గా.. శబరిగిరి మీద భక్తులకు దర్శనమిస్తున్నారు

.అయ్యప్పకు ధర్మశాస్త్ర అనే పేరుం ది.ఇది ధర్మం..ఇది యోగం అని శాసించి..ఆచరింప జేసేవాడు కనుకనే గురు స్వరూ పమైన అయ్యప్పను శాస్త్ర అన్నారు.అయ్యప్ప నిరంతరం చిన్ముద్ర ధరించి ఉంటా డు.బొటన వేలు..చూపుడు వేలు కలిపి ఉంటాడాన్ని చిన్ముద్ర అంటారు.జ్ఞానానికి ప్ర తీక అయిన దక్షి ణామూర్తి చిన్ముద్ర ధరించి ఉంటాడు.అయ్యప్ప కూడా ఈ ముద్ర ధ రించడం అంటే..ఈ స్వామి దక్షి ణామూర్తి స్వరూపమని అర్థం చేసుకోవాలి.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 22:

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో మహిళా సాధికారిత కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాగర్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మీ ్మ నరసింహా గార్డెన్ లో జరిగిన నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రేవంత్ రెడ్డి





ముఖ్యమంత్రి కావడానికి, తాను ఎమ్మెల్యేగా, తన అన్న రఘువీర్ ఎంపీగా గెలవడానికి మహిళలు ఇచ్చిన సపోర్టే కారణమన్నారు. గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మహిళల ఆర్థిక, ఆరోగ్యం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు గాను అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం పై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకాన్ని పెట్టి వారి పట్ల ఉన్న గౌరవాన్ని చాటారని అన్నారు. రూ. 500 కే మహిళలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. మహిళలకు రూ. 4 కోట్ల 20 లక్షల వడ్డీ లేని రుణాలను అందించినట్టు, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 65 వేల మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గడచిన రెండేళ్ల కాలంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. నియోజకవర్గంలో మహిళా శక్తి పెట్రోల్ బంకు



మంజూరు అయిందని త్వరలోనే ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై స్పష్టత ఇస్తామన్నారు. ఉచిత బస్సు పథకం కింద ఆర్టీసీ సంస్థకు రూ. 1.80 కోట్లు చెల్లిస్తున్నామని, నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రూ. కోటి 20 లక్షలు , యూనిఫామ్ స్టిచ్చింగ్ కు రూ.17 లక్షలు, మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు రూ. 75 కోట్ల చెల్లిచామన్నారు. గత కేసీఆర్ పాలనలో ఇచ్చిన చీరలు కేవలం పాత స్టీల్ సామాన్లకు, నారుమడులకు కట్టేందుకు ఉపయోగపడ్డాయే తప్ప మహిళలు గౌరవంగా కట్టుకోవడానికి ఏమాత్రం పనికిరాకుండా పోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని విధాలుగా గౌరవించి, వారి అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్లు కర్నాటి లింగారెడ్డి, ఇరిగి పెద్దులు, డీఇఓ బిక్షపతి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, తాసీల్దార్ రఘు, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఎంపీడీవోలు సుజాత, విజయలక్షి ్మ, ఏపీఎం లక్ష్మీ ్మనారాయణ, ఆర్ ఐ నవీన్, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్ మజాహర్

## నేడు బాసిత్ నగర్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రా మంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం ఉదయం 8 గంటలకు పర్య టిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శనివారం తెలి పారు.ఇటీవల మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ధారావత్ బాలాజీ కుటుంబా న్ని పరామర్శిస్తారని తెలిపారు.మండకాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## పలువురి కుటుంబాలకు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పరామర్శ





కామేపల్లి,నవంబర్ 22 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శనివా రం కామేపల్లి మండలంలో పర్యటించా రు.గోవింద్రాల బంజర,బాసిత్ నగర్,సా తానిగూడెం గ్రామాల్లో పర్యటించి పలు వురు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ఓ పచ్చి బూటకం

- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేయాలి
- రామరాజ్యం పేరుతో బిజెపి రాక్షస పాలన
- మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖ
- పోలవరంతో భద్రాద్రి ఉనికికే ప్రమాదం
- ఆ ఆదు పంచాయితీలను తెలంగాణలో కలపాలి
- శతవసంత ముగింపు సభను జయప్రధం చేద్దాం
- చాడా, తక్కెళ్లపల్లి, బాలనర్సింహా, కలివేన, నెల్లికంటి, సాబీర్ పాషా
- భద్రాచలంలో ముగిసిన ప్రచారజాత

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :





రామరాజ్యం పేరుతో బిజెపి దేశంలో రాక్షస పాలన సాగిస్తూ మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీసి కాషాయం పార్టీ పైచాచికి ఆనందాన్ని పొందుతోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఏ చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లాజోడోఘాట్లో కొమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ప్రారంభమైన ప్రచార జాత 12 జిల్లాల మీదుగా 35నియోజకవర్గాల పరిధిలో కొనసాగి శనివారం భద్రాచలంలో ముగిసింది. ప్రచారజాత బృంధం భద్రాచలం గోదావరి బ్రిడ్జి సమీపానికి రాగానే సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి పూల మాలలు వేశారు. అనంతరం పట్టణ పురవీధుల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ సాగింది. అంబేద్కర్ విగ్రహంతో పాటు విప్లవ వీరుల విగ్రహాలకు పూల మాలలు వేసిన నాయకులు జోహార్లు అర్పించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లె నర్సింహ ఆటాపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జాతా ముగింపు సభలో చాడా, తక్కెళ్లపల్లి మాట్లాడారు. కేంద్రంలోని మోడి సర్కార్ కులాలు, మతాలపేరుతో దేశంలో గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అమలు వర్చాల్సిన పాలకులు హిందుత్వ ఎజెండాను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో కోట్లాది రూపాయలు వెచ్చించి రామమందిరాన్ని నిర్మించిన నరేంద్రమోడి ప్రభుత్వం భద్రాచలం రామాలయాన్ని విస్మరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం రామాలయం నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారని, ఈ విషయంపై దృష్టి సారించకునండా చోద్యం చూడటం సరైంది కాదని హితవు పలికారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన ఐదు గ్రామపంచాయితీలను తెలంగాణలో విలీనం చేయాలని, గోదావరి కరకట్టలను పటిష్ట పరిచి వరదభారి నుండి ఈ ప్రాంత ప్రజలను రక్షి ంచాలని అన్నారు. ప్రశ్నించే వారిని నిర్బంధిస్తూ, వారి గొంతులను నొక్కే ప్రయత్నం పాలకులువూనుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కలివేన శంకర్, ఎం బాలనర్సింహా మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ఓ పచ్చి బూటకం అని, ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి హతమారుస్తున్నారన్నారు. ఈ ఎన్ కౌంటర్లపై సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిజాన్ని హత్యలు, నిర్భంధాలతో అడ్డుకోవడం ఎవరి తరం కాదని, అది అనునిత్యం ఉదయించే అరుణ వర్ణమన్నారు. మావోయిస్టులను చంపేందుకు డెడ్లైన్ పెట్టిన కేంద్రం వారితో శాంతి చర్చలకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. అడవుల్లో దాగున్న ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు అంటగట్టేందుకు ఆపరేషన్ కగార్ను ఓ పావుగా వాడుకుని నరహత్యలు పూనుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఎల్ఏ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానికి కమంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ అంతరాలు లేని సమాజ స్థాపనే ధ్యేయంగా నాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉందన్నారు. స్వదేశ కాంక్షను తొలూత ప్రజల్లో రగిలించింది సిపిఐ అని స్వతంత్ర సంగ్రామంలో ఎందరో యువకిపోరాలు ప్రాణత్యాగం చేశారని చెప్పారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకు లను ఎదుర్కొన్న సిపిఐ ప్రజాక్షేత్రంలో సబ్బండ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరింత ఎరుపెక్కిన పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, మరో వందేళ్లయినా ఇదే స్ఫూర్తి కొనసాగుతుందన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్26న ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోందని, కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈసభకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశ విదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావి వర్గ ప్రతినిధులు హాజరువుతున్నారని చెప్పారు. ఈ శతవసంత ఉత్సవ ముగింపు సభ విజయవంతానికి భారీ ఎత్తున ప్రజలను తరలించాలని, ఇందు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాను భూతిపరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, ఎసి నలీం, కమటం వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాస్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, కంచర్ల జమలయ్య, అడ్డగర్ల తాతాజీ, ఉప్పుశెట్టి రాహుల్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు వల్లె నర్సింహ, మారపాక అనీల్, కసిరెడ్డి మణికంఠా రెడ్డి, రెహమాన్, లక్ష్మీ నారాయణ, జిల్లాలోని మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిసిసి అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలుగా తోట దేవి ప్రసన్న
- ఖమ్మం నగర అధ్యక్షుడిగా నాగండ్ల దీపక్ చౌదరి నియామకం







ఖమ్మం నవంబర్ 22, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమించింది. వైరాకు చెందిన నూతి సత్యనారాయణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు విధేయుడి గా ఉండేవారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ లో సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉంది. ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా పోటీపడి పదేందుకు అనేకమంది ఉన్నప్పటికీ అనూహ్యంగా నూతి సత్యనారాయణ గౌడ్ పేరు ఖరారు కావడం విశేషం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలుగా తోట దేవి ప్రసన్న ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అత్యంత కీలకమైన నాయకత్వం ఉన్నప్పటికీ ఈ పదవి కోసం అనేకమంది పోటీపడ్డారు. చివరకు ఒక మహిళకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా తోట దేవి ప్రసన్న ను నియమించడం పట్ల హర్షధ్వానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో అనేకమంది పైరవీలు సాగించినప్పటికీ టిపిసిసి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది. అదేవిధంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరిని వరించింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సుపరిచితుడుగా ఉన్న దీపక్ చౌదరి నగర అధ్యక్షులుగా ఎన్నిక అవడం విశేష. డిసిసి అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ, ఖమ్మం నగర అధ్యక్షునిగా ఎన్నికైన దీపక్ చౌదరి ఇరువురి ఎంపిక పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు.

## రేపే ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

కల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:



కల్లూరు మండలం దారుక బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం 24వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని దారుక బంజర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం తెలిపారు . ఈ కార్యక్రమానికి టీడీ జనార్ధన్ ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ చింతమనేని ప్రభాకర్ దెందులూరు శాసనసభ్యులు స్థానిక ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు అభిమాన సంఘం దారుక బంజర గ్రామస్తులు తెలిపారు.

## ఉస్మానియా యూనివర్శిటీలో డాక్టరేట్ సాధించిన వడ్డెబోయిన వీరలక్ష్మి

ముదిగొండ, ప్రభాతవార్త:



ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన వడ్డెబోయిన ఉపయ్య (లేటు)-వెంకమ్మ దంపతుల కుమార్తె వడ్డెబోయిన వీరలక్ష్మి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్శిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ కె. భాస్కర్ పర్యవేక్షణలో కాపర్ ఆధారిత ఉత్ప్రేరకాలపై బాష్పదశ కేకాల హైడ్రోజనేషన్ మరియు డీహైడ్రోజనేషన్ అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేశారు. తన పరిశోధనలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వీరలక్ష్మి కి యూనివర్శిటీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. ఈ విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గురువులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఆమె విజయాన్ని గర్వకారణంగా భావిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మత్స్యకారుల గుర్తింపు కార్డుల జారీపై అధికారుల నిర్లక్ష్యం

- అధికారుల తీరుపై ముదిరాజులు తీవ్ర మండిపాటు

ముదిగొండ, ప్రభాతవార్త:ముదిగొండ మండలంలో అర్హత పొందిన మత్స్యకారులకు గుర్తింపు కార్డులు జారీ విషయంలో మత్స్యశాఖ అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం పై తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. వల అల్లటం, ఈసురువాల వేయటం, ఈత పరీక్షలు వంటి అనేక ఫిజికల్ టెస్టులు అధికారుల సమక్షంలో నిర్వహించి సంవత్సరాలు గడిచినా కార్డులు జారీ కాకపోవడం ముదిరాజ్ కులస్తులలో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.బాణాపురం, గంధసిరి, కమలాపురం, మల్లన్నపాలెం, వల్లభి, యాడవల్లి, మాదాపురం తదితర గ్రామాలకు చెందిన అర్హులైన వందలాది మంది ముదిరాజులు గుర్తింపు కార్డుల కోసం ఎదురుచూస్తున్నా ఇప్పటికీ ఎలాంటి స్పందన కనిపించకపోవడం గమనార్హం. పరీక్షలన్నీ వీడియో రికార్డింగ్తో పూర్తవుతున్నప్పటికీ అధికారులు మౌనం పాటించడం మత్స్యకారుల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

- దళారుల దందాకు ప్రోత్సహిస్తోన్న జాప్యమా?

గుర్తింపు కార్డుల జారీ ఆలస్యంతో మత్స్యశాఖ కనుసైగల్లోనే దళారులు స్వైర విహారం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్హులైన ముదిరాజ్లు తమ కుల వృత్తి అయిన చేపల పెంపకం, పట్టే పనులు చేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాల్సి ఉండగా, అధికారుల జాప్యం మధ్య దళారులను పెంపొందించడానికి అని అనుమానాలు వ్యక్తం

